సమగ్ర సమాచార పత్రిక

ముద్ర

www.mudranews.in

హైదరాబాద్
శనివారం, 24.10.2026

www.mudranews.in | @mudranews

సంపుటి:13 సంచిక: 352
పేజీలు: 08 వెల: రూ. 5

జియో ఐపీవోకు కోటి దరఖాస్తులు..

ప్రపంచ రికార్డు!

ఐపీవో చరిత్రలో జియో సంచలనం

- రూ.30,213 కోట్ల ఐపీవోకు స్పందన
- ఇన్వెస్టర్ల నుంచి అనూహ్య ఆదరణ
- అక్టోబర్ 28న స్టాక్ మార్కెట్‌లో జియో లిస్టింగ్



06

భారత్, పోలండ్ విస్తృత

రక్షణ బంధం

2030 కల్లా 6 బిలియన్ డాలర్లకు వాణిజ్యం

- ఇరు దేశాల ప్రధానుల నిర్ణయం
- మోదీ తన మిత్రుడు కావడం గర్వకారణమన్న టుస్క్



02

హైదరాబాద్‌లో

గాలి విషం!

రోజు రోజుకూ పడిపోతున్న ఎయిర్ క్వాలిటీ

- ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాల కంటే అధికంగా కాలుష్య కణాలు
- జాతీయ పరిమితి కంటే 33.3% అధికంగా కాలుష్యం..
- సంగారెడ్డి, నల్గొండలోనూ ప్రమాద ఘంటికలు
- హైదరాబాద్, సంగారెడ్డి, నల్గొండలో పీఎం-10 స్థాయిలు ఆందోళనకరం
- వాహనాల పొగ, పరిశ్రమల వ్యర్థాలు, నిర్మాణ ధూళితో పెరుగుతున్న ముప్పు

ముద్ర, తెలంగాణ బ్యూరో :
తెలంగాణలో వాయు కాలుష్యం ప్రమాద కర స్థాయిలకు చేరుతోంది. హైదరాబాద్ తో పాటు సంగారెడ్డి, నల్గొండ నగరాల్లో గాలి నాణ్యత క్షీణిస్తుండటం ఆందోళన క లిగిస్తోంది. 2025–26 వార్షిక సగటు గణాంకాల ప్రకారం, ఈ నగరాల్లో పీఎం–10 కాలుష్య స్థాయిలు జాతీయ ప్రమాణా లను మించి నమోదయ్యాయి. వాహనాల నుంచి వెలువడే పొగ, పారిశ్రామిక వ్యర్థా లు, రోడ్లపై దుమ్ము, ధూళి, నిర్మాణ కార్యక లాపాలు కాలుష్యానికి ప్రధాన కారణా లుగా నిలుస్తున్నాయి.
కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి నిర్దే శించిన ప్రమాణాల మిగతా 02లో





రాష్ట్రాల మధ్య సమన్వయంతోనే

నేరాల నియంత్రణ

నేరాల కట్టడికి రాష్ట్రాల సమన్వయం కీలకం

- సరిహద్దు నేరాలపై ఉక్కుపాదం మోపాలి
- సైబర్ నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు
- పోలీసు వ్యవస్థలో నిరంతర సంస్కరణలు
- నక్సల్స్ రహితంగా తెలంగాణ
- పోలీసుల సంక్షేమానికి పెద్దపీట
- దక్షిణాది రాష్ట్రాలకు టెక్నాలజీ సహకారం
- సౌత్ స్టేట్స్ డీజీపీల సమావేశంలో సీఎం రేవంత్

ముద్ర, హైదరాబాద్:
నేరాల నియంత్రణకు రాష్ట్రాల పోలీసు విభాగాల మధ్య సమన్వయం మరింత పెర గాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సరిహద్దులు దాటి నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు పటిష్టమైన వ్యవస్థ లను ఏర్పాటు చేసుకోవాలని సూచించా రు. దక్షిణ భారతదేశాన్ని సురక్షిత ప్రాంతం గా తీర్చిదిద్దాల్సిన బాధ్యత పోలీసు ఉన్నతా ధికారులపై ఉందన్నారు. హైదరాబాద్ లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెం టర్ (ICCC)లో దక్షిణాది రాష్ట్రాల పోలీ సు ఉన్నతాధికారుల సమన్వయ కమిటీ (SRPCC) సమావేశాన్ని శుక్రవారం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా పోలీసు సంస్కరణలు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల నియంత్రణ, పోలీసు సంక్షే మం తదితర అంశాలపై మాట్లాడారు.

పోలీసు వ్యవస్థలో నిరంతర సంస్కరణలు అవసరం


సమాజానికి భద్రత, రక్షణ అనేవి పునాదు లని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సమ ర్థవంతంగా, నైతిక విలువలతో, నిష్పక్షపా తంగా పనిచేసే పోలీసు వ్యవస్థను ప్రజలు కోరుకుంటారని చెప్పారు. మారుతున్న నేరాల స్వరూపానికి అనుగుణంగా పోలీ సింగ్ విధానాల్లో మార్పులు రావాలని, సంస్కరణలు నిరంతరం కొనసాగాలని అ భిప్రాయపడ్డారు. పోలీసు వ్యవస్థకు కేటా యించే వనరులను ఖర్చుగా కాకుండా, మెరుగైన సమాజ నిర్మాణానికి, పౌరుల భద్రతకు చేసే పెట్టుబడిగా భావిస్తున్నాన న్నారు. మిగతా 02లో



బీఆర్ఎస్ డిఫెన్స్ గేమ్

గులాబీ పార్టీకి లీగల్ పోరాటమే సేఫా?

- బీఆర్ఎస్ రాజకీయ పోరాటం కోర్టులకే పరిమితమా?
- ఆరోపణలకు లీగల్ నోటీసులే అస్త్రం..
- ప్రజాక్షేత్రంలో ఎదురుదాడి ఎక్కడ?
- కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులపై విమర్శలు వస్తే న్యాయపోరాటమే మార్గమా?
- గులాబీ శ్రేణుల్లో చర్చ!



ముద్ర, తెలంగాణ బ్యూరో/హైదరాబాద్:
తెలంగాణ రాజకీయాల్లో బీఆర్ఎస్ అనుసరిస్తున్న వ్యూహాలు చర్చనీయాం శంగా మారుతున్నాయి. పార్టీ అధినేత కేసీఆర్‌పై ఆరోపణలు వచ్చినా.. కీలక నేతలు కేటీఆర్, హరీష్ రావులను ల క్ష్యంగా చేసుకున్నా లీగల్ నోటీసులతో స్పందించడం బీఆర్ఎస్ వ్యూహంలో భాగంగా కనిపిస్తోంది. అయితే రాజకీ య ప్రత్యర్థుల విమర్శలకు న్యాయపర మైన చర్యలతోనే సమాధానం చెప్పడం వల్ల రాజకీయంగా ఆశించిన ప్రయోజ నం దక్కుతుందా? ప్రజాక్షేత్రంలో ఎదు రుదాడి చేయాల్సిన అవసరం లేదా? అనే ప్రశ్నలు తెరపైకి వస్తున్నాయి.

లీగల్ నోటీసులతోనే సరిపోతుందా?
కేసీఆర్ ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు కొండ పోచమ్మ సాగర్ కాలువ ద్వారా నీటిని మళ్లించారంటూ మీడియాలో వచ్చిన కథనాలు, కాంగ్రెస్ నేతల విమర్శల నే పథ్యంలో బీఆర్ఎస్ లీగల్ సెల్ స్పందిం చినట్లు కథనాలు వెలువడ్డాయి. గతం లోనూ కేటీఆర్, హరీష్ రావులపై వచ్చి న ఆరోపణల విషయంలో పార్టీ నేతలు చట్టపరమైన చర్యలకు ప్రాధాన్యం ఇచ్చి న సందర్భాలున్నాయి. దీంతో రాజకీ య విమర్శలను ఎదుర్కోవడంలో బీఆ ర్ఎస్ అనుసరిస్తున్న పద్ధతిపై చర్చ జరు గుతోంది.

రాజకీయాల్లో ఆరోపణలకు ఆధారాల తో సమాధానం చెప్పడం, మీడియా స మావేశాలు నిర్వహించడం, బహిరంగ సభల్లో ప్రత్యర్థులను నిలదీయడం కీల కమని రాజకీయ పరిశీలకులు అభిప్రా యపడుతున్నారు. మరోవైపు, నిరాధార మైన ఆరోపణలు తమ ప్రతిష్టను దెబ్బతీ స్తున్నాయని భావించే నాయకులు చట్ట పరమైన మార్గాన్ని ఎంచుకోవడం సహ జమే. అయితే లీగల్ నోటీసులు పంప డంతోపాటు ప్రజలకు వాస్తవాలను వివ రించడంపైనా పార్టీ దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్త మవుతున్నాయి.

రాజకీయంగా నష్టమా.. న్యాయ పరంగా రక్షణా?
లీగల్ నోటీసులు జారీ చేయడం వల్ల ఆరోపణలు చేసినవారిపై చట్టపరమైన ఒత్తిడి పెరగవచ్చు. కానీ నోటీసు పంపి నంత మాత్రాన ఆరోపణలు అసత్యమని తేలిపోదు. అలాగే నోటీసులు అందుకు న్నంత మాత్రాన ఆరోపణలు నిజమని నిర్ధారణకు రాలేం. వాటి వాస్తవికతను ఆధారాలు, సంబంధిత పత్రాలు, న్యా యపరమైన ప్రక్రియలే నిర్ణయిస్తాయి. అయితే రాజకీయంగా ప్రజాభిప్రాయం వేగంగా మారే పరిస్థితుల్లో న్యాయపో రాటం ఒక్కటే సరిపోదని కొందరు విశ్లే షకులు భావిస్తున్నారు. ఆరోపణలకు సంబంధించి ఆధారాలను బహిరంగం గా వెల్లడించి, ప్రజలకు స్పష్టత ఇవ్వడం ద్వారా పార్టీ తన వాదనను బలంగా విని పించవచ్చని సూచిస్తున్నారు.

క్యాడర్ కోరుకునేది ఏంటి?
కాంగ్రెస్ ప్రభుత్వం, ఇతర రాజకీయ ప్రత్యర్థులు బీఆర్ఎస్ నేతలపై చేస్తున్న విమర్శలకు పార్టీ మరింత దూకుడుగా రాజకీయ సమాధానం ఇవ్వాలని కొంద రు శ్రేణులు ఆశిస్తున్నట్లు చర్చ సాగు తోంది. సోషల్ మిగతా 02లో



ఎల్‌నినో

ముప్పు

తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తం

- కరువు నివారణకు కలెక్టర్లకు సీఎం కీలక ఆదేశాలు
- గిరిజన కుటుంబాలకు కొత్త జాబ్ కార్డులు
- ఉపాధి హామీ కింద 125 రోజుల పని
- పేద కుటుంబాలకు ఇబ్బందులు రాకుండా చర్యలు

02

పండుగ వేళ

తీపి విషం

హైదరాబాద్ నగరంలో స్వీట్ షాపుల బరితెగింపు..

- పలు షాపుల్లో కల్తీ మిఠాయిలు.. వేల కేజీలు సీజ్
- గడువు ముగిసిన స్వీట్లతో కొత్త మిఠాయిల తయారీ
- నిబంధనలు ఉల్లంఘించిన షాపుల లైసెన్సులు రద్దు
- పండుగ వేళ కల్తీ స్వీట్లపై టీజీ-సేఫ్ అధికారుల కొరడా

02



మహారాష్ట్రను

ఒప్పించి తీరాలి

తుమ్మిడిహెట్టి బ్యారేజీపై అధికారులకు సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

- 152 మీటర్ల ఎత్తుకు మహారాష్ట్రను ఒప్పించాలి
- ఆదిలాబాద్‌లో 2 లక్షల ఎకరాలకు సాగునీరు
- డిండి, అచ్చంపేట ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు
- సాగునీటి ప్రాజెక్టులపై సమీక్ష



02



దేశ రాజకీయాల్లో కేసీఆర్

చక్రం తిప్పుతారు

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు యువత గుణపాఠం చెబుతుంది: కేటీఆర్

- కాంగ్రెస్, బీజేపీయేతర కూటమి దేశంలో కీలకపాత్ర పోషిస్తుంది

02

జడ్పీ సీట్లపై

బాబు-పవన్ చర్చ

జనసేనకు 7-8 జడ్పీ స్థానాలా?

- టీడీపీ–జనసేన సీట్ల సర్దుబాటుపై ఫోకస్
- కూటమి ఐక్యతపై చంద్రబాబు, పవన్ కీలక భేటీ
- స్థానిక ఎన్నికల్లో విభేదాలకు చెక్ పెట్టే యత్నం



02

ఇదీ AI ముద్ర

ఖమ్మం జిల్లా వైరా మండలం నారపనేనిపల్లి గ్రామానికి చెందిన తడకమళ్ల విజయ భర్త కష్టాన్ని చూసి ఏడాది కాలంగా తాను ఆదా చేసిన రూ.10 నాణేలతో బైక్ ను కొన్నిచ్చి గిఫ్ట్ గా ఇచ్చింది



సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
www.mudranews.in | @mudranews
శనివారం, 24 అక్టోబర్, 2026

జీర్ణక్రియకు ఎంతో మేలు!

జొన్నల్లోని ఫైబర్ జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగుపరచడంలో, మలబద్ధకం సమస్యను తగ్గించడంలో సహాయపడుతుంది. జీర్ణక్రియ సజావుగా సాగేందుకు తోడ్పడుతుంది.



బీఆర్ఎస్ డిఫెన్స్ గేమ్

(మొదటి పేజీ తరువాయి)
మీడియా ప్రచారానికి కేవలం నోటీసులతో కాకుండా, వాస్తవాలతో కూడిన ప్రతివాదం తోనూ సమాధానం చెప్పాలనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. అయితే బీఆర్ఎస్ వర్గాల వాదన మరోలా ఉంది. పార్టీ అధినేత ప్రతిష్టను దెబ్బతీసేందుకు అసత్య ప్రచారం జరుగుతున్నప్పుడు చట్టపరమైన చర్యలు తీసుకోవడం అవసరమని వారు సమర్థించుకుంటున్నారు. తప్పుడు ప్రచారాన్ని అడ్డుకోవడానికి న్యాయపరమైన మార్గాలను ఉపయోగించడంలో తప్పులేదని చెబుతున్నారు.

ముందున్న అసలు సవాలు ఇదే!
బీఆర్ఎస్‌కు ఇప్పుడు న్యాయపోరాటంతో పాటు రాజకీయంగా తన వాదనను ప్రజల్లోకి తీసుకెళ్లడం కూడా కీలకంగా మారింది. ఆరోపణలకు ఆధారాలతో సమాధానం చెప్పడం, ప్రభుత్వ విధానాలపై ప్రశ్నలు సంధించడం, ప్రజా సమస్యలపై పోరాటం చేయడం వంటి అంశాలు పార్టీ వ్యూహంలో ఎంత ప్రాధాన్యం పొందుతాయన్నది ఆసక్తికరంగా మారింది. లీగల్ నోటీసులు చట్టపరమైన సాధనాలు మాత్రమే. అవి రాజకీయ ప్రత్యుత్తరానికి ప్రత్యామ్నాయమా, లేక ప్రజాక్షేత్రంలో పోరాటానికి తోడ్పడే మరో మార్గమా అన్నది బీఆర్ఎస్ అనుసరించే భవిష్యత్ కార్యాచరణపై ఆధారపడి ఉంటుంది. న్యాయపరమైన చర్యలు, రాజకీయ ఎదురుదాడి.. ఈ రెండింటి మధ్య సమతూకం సాధించడమే పార్టీ ముందున్న సవాలు.



రాష్ట్రాల మధ్య సమన్వయంతోనే
నేరాల నియంత్రణ

(మొదటి పేజీ తరువాయి)
ప్రకారం, పీఎం–10 వార్షిక సగటు స్థాయి ఒక క్యూబిక్ మీటరు గాలిలో 60 మైక్రోగ్రాములకు మించకూడదు. అయితే హైదరాబాద్‌లో ఇది 80 మైక్రోగ్రాములకు చేరింది. అంటే జాతీయ పరిమితి కంటే 33.3 శాతం అధికం. సంగారెడ్డిలో 78 మైక్రోగ్రాములు నమోదవడంతో పరిమితిని మించి 30 శాతం కాలుష్యం ఉన్నట్లు తెలుస్తోంది. నల్గొండలో 71 మైక్రోగ్రాముల స్థాయి నమోదై, జాతీయ ప్రమాణం కంటే 18.3 శాతం అధికంగా ఉంది. రాష్ట్రాల పోలీసు విభాగాలు, ప్రత్యేక విభాగాల మధ్య సమన్వయం పెంపొందించేందుకు SRPCC సమావేశం ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మారుతున్న నేరాల తీరుకు అనుగుణంగా హైదరాబాద్ పోలీసు వ్యవస్థను మూడు కమిషనరేట్లుగా (హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి) విభజించామని అలాగే సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల కట్టడి, రక్షణ కోసం HY-DRAA, EAGLE, T-Safe వంటి ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

రాష్ట్రాన్ని నక్సల్ ఫ్రీ తెలంగాణగా మార్చాం
తెలంగాణను పూర్తిగా నక్సల్స్ రహిత రాష్ట్రంగా మార్చడంలో కృషి చేసిన మన పోలీసు అధికారులను కేంద్ర హోంమంత్రి అమిత్ షా అభినందించారని ఈసందర్భంగా గుర్తు చేశారు. ప్రధాని నిర్వహించిన ప్రగతి సమీక్ష సందర్భంగా సైబర్ నేరాల నియంత్రణలో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందన్నారు. సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, ట్రాఫిక్ సమస్యలు ప్రస్తుతం ప్రధాన సవాళ్లుగా మారాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ సమస్యలను ఎదుర్కొనేందుకు ప్రతి పోలీసు విభాగం సాంకేతిక పరిజ్ఞానం, శిక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. తెలంగాణ పోలీసు శాఖ చేపట్టిన సంస్కరణలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని అన్నారు. హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసు విభాగంలో ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్‌జెండర్లను నియమించడం ద్వారా తెలంగాణ ప్రత్యేక గుర్తింపు పొందిందని పేర్కొన్నారు.

పోలీసుల సంక్షేమం - ప్రభుత్వ బాధ్యత
పోలీసుల సంక్షేమం తమ అత్యంత ప్రాధాన్యత అని సీఎం పేర్కొన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు కుటుంబాలకు సర్వీసును బట్టి రూ. కోటి నుంచి రూ.2 కోట్ల వరకు ఎక్స్‌గ్రేషియా, గృహ నిర్మాణ స్థలాలు, కారుణ్య నియామకాలు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. అంతేకాకుండా పోలీసు సిబ్బంది పిల్లల కోసం 'యంగ్ ఇండియా పోలీస్ స్కూల్' ఏర్పాటు చేశామని తెలిపారు.

సమన్వయంతోనే నేరాల కట్టడి
ఏ ఒక్క రాష్ట్రం తన ప్రయత్నాలతో మాత్రమే నేరరహితంగా మారడం సాధ్యం కాదని, అన్ని రాష్ట్రాల పోలీసుల మధ్య సమన్వయం ఎంతో అవసరమని అన్నారు. మన పొరుగు రాష్ట్రాలతో సాంకేతిక మౌలిక సదుపాయాలను, ICCC వ్యవస్థను పంచుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్, కర్ణాటక డీజీపీ డాక్టర్ ఎంఏ సలీమ్, తమిళనాడు డీజీపీ డాక్టర్ మహేష్ అగర్వాల్, పుదుచ్చేరి డీజీపీ షాలిని సింగ్, లక్షద్వీప్ ఏడీజీ బి. శంకర్ జైస్వాల్, కేరళ ఐజీ అజీతా బేగం, ఆంధ్రప్రదేశ్ ఐజీపీ రవి కృష్ణ పాల్గొన్నారు.

మహారాష్ట్రను ఒప్పించి తీరాలి

ముద్ర, హైదరాబాద్ :
రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందులో భాగంగా మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలోని బోధి పెవిలియన్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇరిగేషన్ శాఖపై అత్యున్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో తుమ్మిడిహెట్టి బ్యారేజీ, డిండి, అచ్చంపేట ఎత్తిపోతల ప్రాజెక్టులపై సీఎం అధికారులతో విస్తృతంగా చర్చించారు. సమీక్షలో ప్రధానంగా తుమ్మిడిహెట్టి బ్యారేజీ అంశంపై కీలక నిర్ణయం తీసుకున్నారు. త్వరలో మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలకు సిద్ధం కావాలని అధికారులను సీఎం ఆదేశించారు. త్వరలోనే చర్చలకు ఆహ్వానిస్తామని మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఇప్పటికే హామీ ఇచ్చినట్లు ఈ సమావేశంలో ప్రస్తావించారు.

బ్యారేజీ ఎత్తు, ముంపు అంశాలపై వివరణ..
తుమ్మిడిహెట్టి బ్యారేజీని 152 మీటర్ల ఎత్తున నిర్మిస్తే ఎంత నీటిని తీసుకోవడానికి వీలవుతుందనే అంశంపై అధికారులకు సీఎం రేవంత్ రెడ్డికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఇదే సమయంలో, ఈ ఎత్తు కారణంగా మహారాష్ట్రలో ఎంత మేర భూములు ముంపునకు గురవుతాయనే దానిపై కూడా అధికారులు సీఎంకు పూర్తి వివరాలు అందజేశారు.

ఆదిలాబాద్ రైతులకు సాగునీరే లక్ష్యం..
ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కనీసం 2 లక్షల ఎకరాలకు సాగునీరు అందేలా బ్యారేజీ ఎత్తు ఉండాలని సీఎం స్పష్టం చేశారు. ఏది ఏమైనప్పటికీ 152 మీటర్ల ఎత్తున బ్యారేజీ నిర్మించేలా మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని అధికారులను ఆదేశించారు. ఆ రాష్ట్రంతో చర్చలు జరిపి ఒప్పించేందుకు అవసరమైన అన్నిరకాల నివేదికలను పక్కాగా సిద్ధం చేయాలని, ఇటీవల ఢిల్లీలో జరిగిన సమావేశాల వివరాలన్నింటినీ ఎప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలని సీఎం సూచించారు.



తుమ్మిడిహెట్టితో పాటు ఇతర కీలక ప్రాజెక్టుల నీటి కేటాయింపులపై సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. డిండి ప్రాజెక్టుకు 0.5 టీఎంసీల నీటిని కేటాయించాలని అధికారులను ఆదేశించారు. అచ్చంపేట ఎత్తిపోతలకు 01 టీఎంసీల నీరు కేటాయించాలని స్పష్టం చేశారు. ఏదుల రిజర్వాయర్‌కు అదనంగా 0.6 టీఎంసీల నీటిని కేటాయించడంతో పాటు, అవసరమైన పంప్ హౌస్‌లు, పంపుల పనులను వెంటనే చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

జడ్పీ సీట్లపై చంద్రబాబు-పవన్ చర్చ

ముద్ర, అమరావతి :
ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మధ్య సమావేశం ముగిసింది. సీఎం నివాసానికి కాన్వాయ్‌తో వచ్చిన పవన్.. ఆయనతో సుమారు అరగంట పాటు భేటీ అయ్యారు. రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాలు, స్థానిక సంస్థల ఎన్నికలు, జిల్లా పరిషత్ స్థానాల సర్దుబాటు వంటి అంశాలపై ఇరువురు నేతలు చర్చించినట్లు సమాచారం. మున్సిపల్ ఎన్నికల్లో అనుసరించిన సీట్ల సర్దుబాటు ఫార్ములా తరహాలోనే జిల్లా పరిషత్ ఎన్నికల్లోనూ టీడీపీ, జనసేన మధ్య స్థానాల కేటాయింపు ఉండే అంశంపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. జనసేన పార్టీ 7 లేదా 8 జిల్లా పరిషత్ స్థానాలను కోరుతున్నట్లు సమాచారం.

చిత్తూరు, తిరుపతి, కాకినాడ, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో కొన్ని స్థానాలను జనసేన ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ జిల్లాల్లో పార్టీకి అనుకూలంగా ఉన్న స్థానాలను గుర్తించి సీట్ల సర్దుబాటు చేసుకునే అంశంపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చర్చించినట్లు సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల సమయంలో కొన్ని ప్రాంతాల్లో టీడీపీ–జనసేన నాయకులు, కార్యకర్తల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొన్న విషయం తెలిసిందే. ఈ పరిణామాలపై కూడా ఇరువురు నేతలు చర్చించినట్లు సమాచారం. క్షేత్రస్థాయిలో ఇరు పార్టీల మధ్య విభేదాలు తలెత్తకుండా, నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసేలా చర్యలు తీసుకోవడం గురించి చర్చించినట్లు తెలుస్తోంది. ఎన్నికల సమయంలో కూటమి ఐక్యతను కొనసాగిస్తూ, పరస్పర సహకారంతో ముందుకు వెళ్లేలా సంకేతాలు ఇచ్చే అంశంపైనా సమావేశంలో చర్చ జరిగినట్లు సమాచారం.



హైదరాబాద్‌లో గాలి విషం!

(మొదటి పేజీ తరువాయి)
ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) సూచించిన పీఎం–10 వార్షిక మార్గదర్శక పరిమితి క్యూబిక్ మీటరుకు 15 మైక్రోగ్రాములు మాత్రమే. ఈ ప్రమాణంతో పోలిస్తే హైదరాబాద్‌లో కాలుష్య స్థాయి 5.3 రెట్లు, సంగారెడ్డిలో 5.2 రెట్లు, నల్గొండలో 4.7 రెట్లు అధికంగా ఉంది. గణాంకాలు నగరాల్లో గాలి నాణ్యత మెరుగుపరిచేందుకు మరింత సమర్థవంతమైన చర్యలు అవసరమని సూచిస్తున్నాయి.

ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం
గాలిలోని సూక్ష్మ ధూళి కణాలు శ్వాసకోశ వ్యవస్థపై ప్రభావం చూపుతాయి. దీర్ఘకాలం కాలుష్య గాలిని పీల్చడం వల్ల ఊపిరితిత్తుల సమస్యలు, ఆస్తమా తీవ్రత పెరగడం, గుండె సంబంధిత వ్యాధుల ముప్పు అధికమయ్యే అవకాశం ఉంది. పిల్లలు, వృద్ధులు, ఇప్పటికే శ్వాసకోశ లేదా గుండె సమస్యలతో బాధపడుతున్నవారు జాగ్రత్తగా ఉండాలి.


2019లో ప్రారంభమైన జాతీయ స్వచ్ఛ వాయు కార్యక్రమం ద్వారా కాలుష్య నియంత్రణకు చర్యలు చేపట్టినప్పటికీ, తాజా గణాంకాల్లో కాలుష్య స్థాయిలు జాతీయ ప్రమాణాలను మించి ఉండటం సవాలుగా మారింది. వాహనాల ఉద్గారాల నియంత్రణ, రోడ్లపై దుమ్ము తగ్గింపు, నిర్మాణ ప్రదేశాల్లో కాలుష్య నియంత్రణ, పరిశ్రమల నుంచి వెలువడే ఉద్గారాలపై పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేయాల్సిన అవసరం ఉంది. ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని పర్యావరణ నిపుణులు సూచిస్తున్నారు.

ఎల్‌నినో ముప్పు

ముద్ర, హైదరాబాద్ :
రాష్ట్రంలో ఎల్‌నినో పరిస్థితులు, కరువు ప్రభావంపై తెలంగాణ ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. ప్రజాభవన్‌లో ముఖ్యమంత్రి రేవంత్, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కుల సంయుక్త ఆధ్వర్యంలో ఉన్నతస్థాయి కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరై ప్రస్తుత పరిస్థితులపై సమగ్రంగా చర్చించారు. రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం కారణంగా తలెత్తే కరువు పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రభుత్వం స్పష్టమైన ప్రణాళికను సిద్ధం చేసింది. ముఖ్యంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో కరువు ప్రభావం పడకుండా ఉపాధి హామీ పథకాన్ని విస్తృతంగా అమలు చేయాలని నిర్ణయించారు.

గిరిజన ప్రాంతాల్లో ఉపాధి కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం ఈ క్రింది కీలక ఆదేశాలను జారీ చేసింది. ఇప్పటివరకు జాబ్ కార్డులు లేని అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి వెంటనే కొత్త కార్డులు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. జాబ్ కార్డులలో కుటుంబంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతీ సభ్యుడి పేరును చేర్చాలని స్పష్టం చేశారు. గిరిజన ప్రాంతాల్లో ఉపాధి హామీ కింద ప్రతీ కుటుంబానికి 125 రోజుల ఉపాధి కల్పించేలా తగిన చర్యలు చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించింది.

ఈ నిర్ణయాలన్నింటినీ క్షేత్రస్థాయిలో వేగంగా అమలు చేయాలని, గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్లకు ముఖ్యమంత్రి రేవంత్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కరువు పరిస్థితుల్లో ఏ ఒక్క పేద, గిరిజన కుటుంబం కూడా ఇబ్బంది పడకుండా యంత్రాంగం నిరంతరం అందుబాటులో ఉండాలని సీఎం సూచించారు.




కేసీఆర్ చక్రం తిప్పే రోజులు వస్తున్నాయి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ముద్ర, హైదరాబాద్ :
దేశ రాజకీయాల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కీలక పాత్ర పోషించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, ఆయన జాతీయ స్థాయిలో చక్రం తిప్పే సమయం ఆసన్నమైందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వ హడావిడి కొద్దిరోజులు మాత్రమేనని, ఆ తర్వాత మళ్లీ కేసీఆరే ముఖ్యమంత్రి అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన అంబర్‌పేట నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య నేతల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని కేటీఆర్ ఆరోపించారు. తీవ్రమైన విద్యుత్ కోతల వల్ల రైతులు అల్లాడుతున్నారని, వారి కష్టాలను పట్టించుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. ఎల్‌నినో ప్రభావంపై నిపుణులు 10 నెలల ముందే హెచ్చరించినప్పటికీ, ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టడంలో విఫలమైందని మండిపడ్డారు. కాంగ్రెస్ హామీలను నమ్మి మోసపోయిన అన్ని వర్గాల ప్రజలు ఇప్పుడు మళ్లీ బీఆర్ఎస్ వైపే చూస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి హడావిడి మరికొద్దిరోజులు మాత్రమే ఉంటుందని కేటీఆర్ పేర్కొన్నారు.

జాతీయ రాజకీయాల గురించి ప్రస్తావిస్తూ, భవిష్యత్తులో కాంగ్రెస్, బీజేపీయేతర పార్టీలే దేశంలో నిర్ణయాత్మక పాత్ర పోషిస్తాయని కేటీఆర్ జోస్యం చెప్పారు. రాహుల్ గాంధీ ఎన్ని ప్రయత్నాలు చేసినా ఆశించిన ఫలితం ఉండదని, అటు ప్రధాని మోదీ పాలనలోనూ దేశానికి చేకూరిన ప్రయోజనం ఏమీ లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం తెలంగాణ నుంచి గెలిచిన ఎంపీలెవరూ పార్లమెంటులో గళం విప్పడం లేదని ఆయన దుయ్యబట్టారు. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు యువత తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రభుత్వ వైఫల్యాల పల్లే నేడు యువత రోడ్లపైకి వచ్చి పోరాటాలు చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతలు రాష్ట్ర అభివృద్ధిని విస్మరించి, కేవలం ప్రతిపక్షాలను విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని ఆయన ఆరోపించారు.



పండుగ వేళ 'తీపి' విషం

ముద్ర, హైదరాబాద్:
పండుగ వచ్చిందంటే చాలు.. ఇళ్లన్నీ పిండివంటలు, రకరకాల మిఠాయిల ఘుమఘుమలతో కళకళలాడాలి. కానీ భాగ్యనగరంలో పేరుమోసిన స్వీట్ షాపుల కిచెన్ల లోకి తొంగిచూస్తే మాత్రం వాంతులు వచ్చేంత దారుణ దృశ్యాలు కంటపడుతున్నాయి. ప్రజల పండుగ ఉత్సాహాన్ని సొమ్ము చేసుకుంటూ, నిలువునా ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న మిఠాయి దుకాణాలపై తెలంగాణ ఆహార భద్రతా విభాగం అధికారులు మెరుపుదాడులు నిర్వహించారు.

తీపి ముసుగులో కల్తీ దందా: కిచెన్లలో కళ్లుతిరిగే నిజాలు ఎంతో ఆర్భాటంగా, తళతళలాడే గాజు షోకేసుల్లో అమర్చే మిఠాయిల వెనుక ఉన్న అసలు రహస్యం బయటపడింది. ఫుడ్ వింగ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాలకు చెందిన 12 ప్రత్యేక బృందాలు గ్రేటర్ పరిధిలోని 17 ప్రముఖ స్వీట్ షాపులను జల్లెడ పట్టాయి. తయారీ కేంద్రాల్లోకి అడుగుపెట్టిన అధికారులకే దిమ్మతిరిగే పరిస్థితులు కనిపించాయి.

కుళ్ళిన ముడిసరుకు: బూజు పట్టిన పదార్థాలు, పురుగులు పట్టిన వేరుశెనగ పల్లీలు, నిల్వ ఉంచిన రసాయన నూనెలు నేరుగా మిఠాయిల తయారీలో వాడుతున్నారు.

ఎక్స్‌పైరీ స్వీట్లతో కొత్త స్వీట్లు: గడువు ముగిసిన, అమ్ముడుపోని పాత స్వీట్లను పారేయకుండా.. వాటినే మళ్లీ వేడి చేసి, రంగులు, పంచదార పాకం జోడించి కొత్త స్వీట్లుగా మార్చి కస్టమర్ల నెత్తిన రుద్దుతున్నారు.

నరకప్రాయమైన వాతావరణం: ఈగలు ముసిరిన గదులు, మురికి నీరు నిలిచిన నేలలు, చేతులకు గ్లౌజులు గానీ, తలలకు క్యాపులు గానీ లేకుండా అత్యంత మురికిగా ఉన్న కార్మికులు మిఠాయిలను తయారుచేస్తూ కనిపించారు. ఆరోగ్యాలతో చెలగాటం ఆడితే వేటు తప్పదు తనిఖీల సందర్భంగా వేల కేజీల కల్తీ, గడువు ముగిసిన మిఠాయిలను అధికారులు అక్కడికక్కడే సీజ్ చేసి నేలమట్టం చేశారు. నిబంధనలను బేఖాతరు చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రముఖ సంస్థలపై కఠిన చర్యలు చేపట్టారు. పలు దుకాణాలకు తక్షణ షోకాజ్ నోటీసులు జారీ చేయడంతో పాటు తీవ్ర ఉల్లంఘనలకు పాల్పడిన పలు ప్రముఖ షాపుల లైసెన్సులను రద్దు చేశారు.

లైసెన్సుల రద్దు, తనిఖీలకు గురైన సంస్థల జాబితాలో శ్రీజ ఫుడ్స్, వాసిరెడ్డి స్వీట్స్, ప్రమోద స్వీట్స్, గోదావరి వంటిల్లు, బాలాజీ రతన్‌లాల్, రామదాస్ స్వీట్స్, స్వీట్ బాస్కెట్, స్వగృహ ఫుడ్స్, అభిరుచి ఫుడ్స్, రాజీవ్ రెడ్డి, శుభం ఫుడ్స్, మిఠాయి మియా, సుదర్శన్ రెడ్డి స్వీట్స్, హనీ ఫుడ్స్, ఆల్మండ్ హౌస్, మధుర స్వీట్స్, మెజిస్టిక్ స్వీట్స్ తదితరాలు ఉన్నాయి. పండుగల సీజన్‌లో కాసుల కక్కుర్తితో నాణ్యతలేని, కల్తీ ఆహారాన్ని విక్రయిస్తే ఎంతటి పేరున్న బ్రాండ్ అయినా ఉపేక్షించేది లేదని, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఆహార భద్రతా అధికారులు స్పష్టం చేశారు. వినియోగదారులు కూడా స్వీట్లు కొనుగోలు చేసే సమయంలో తయారీ తేదీ, నాణ్యతా ప్రమాణాలను పరిశీలించి అప్రమత్తంగా ఉండాలన్నారు.

భారత్, పోలండ్ రక్షణ బంధం

ముద్ర, న్యూఢిల్లీ :
భారత్, పోలండ్‌ల మధ్య విస్తృత రక్షణ బంధానికి బాటలు పడ్డాయి. అంతరిక్ష, అణు ఇంధన రంగాల్లోనూ మరింతగా సహకరించుకోవాలని ఇరు దేశాలు నిర్ణయించాయి. దీంతోపాటు వాణిజ్యాన్ని ఇప్పుడున్న దానికి రెట్టింపు చేస్తూ 2030 నాటికి 6 బిలియన్ డాలర్లకు చేర్చాలని నిశ్చయించాయి. మన దేశంలో 3 రోజుల పర్యటనకు వచ్చిన పోలండ్ ప్రధాని డొనాల్డ్ టుస్క్, ప్రధాని మోదీ మధ్య గురువారం దిల్లీలో ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. అనంతరం రెండు దేశాలు కలిసి నాలుగు అంశాలపై ప్రకటన చేశాయి. ఇందులో వాణిజ్యం రెట్టింపు, రక్షణ రంగ పరిశ్రమల ఏర్పాటుపై చర్చలు, ఉగ్రవాద వ్యతిరేక పోరాటం ఉన్నాయి.

ఉక్రెయిన్–రష్యా, పశ్చిమాసియాల్లో శాంతి సాధనకు జరిగే ఎటువంటి అర్థవంతమైన ప్రయత్నాలకైనా పూర్తి మద్దతిస్తామని ప్రధాని మోదీ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. భారత్, పోలండ్‌లు ప్రజాస్వామ్య విలువలను నమ్ముతాయని, చట్టాలను గౌరవిస్తాయని పేర్కొన్నారు. మరోవైపు మోదీపై టుస్క్ ప్రశంసల జల్లు కురిపించారు. తన స్నేహితుడని చెప్పుకోవడం గర్వంగా ఉందని పేర్కొన్నారు. 'పోలండ్‌తో కలిసి రక్షణ, అంతరిక్ష, అణు ఇంధన రంగాల్లో అభివృద్ధి, తయారీకి కృషి చేయాలని నిర్ణయించాం. కీలక ఖనిజాలు, బొగ్గు రంగాల్లోనూ సహకరించుకోవాలని అంగీకరించాం' అని మోదీ పేర్కొన్నారు. 'రెండో ప్రపంచ యుద్ధ కాలంలో జామ్‌నగర్, కొల్హాపుర్ రాజ కుటుంబాలు.. పోలండ్‌కు చెందిన వేల మంది పిల్లలు, ప్రజలకు ఆశ్రయమిచ్చాయి. 2022లో ఉక్రెయిన్–రష్యా యుద్ధం ప్రారంభమైనప్పుడు అదే తరహాలో భారతీయులను తరలించేందుకు పోలండ్ సహకరించింది' అని మోదీ వివరించారు.

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
శనివారం 24.10.2026
www.mudranews.in | @mudranews

జొన్నరొట్టెతో గ్లూటెన్ రహిత ఆహారానికి మంచి ఎంపిక!

జొన్నలు సహజంగానే గ్లూటెన్ రహిత ధాన్యం. గ్లూటెన్ తీసుకోకూడని వారికి ఇవి మంచి ప్రత్యామ్నాయం. అయితే కలుషితం కాకుండా తయారుచేసిన జొన్న పిండిని ఎంచుకోవాలి.



ప్రతిభకు ప్రోత్సాహం.. విద్యకు భరోసా

బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌కు రూ.40.68 కోట్ల బకాయిల విడుదల
32 వేల మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఇంగ్లిష్ మీడియం విద్య.. 225కుపైగా ప్రైవేటు పాఠశాలలకు ఊరట
సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సహకారంతో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ప్రత్యేక చొరవ



ముద్ర, హైదరాబాద్ : ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులకు నాణ్యమైన ఇంగ్లిష్ మీడియం విద్యతోపాటు వసతి సౌకర్యాన్ని అందిస్తున్న బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచింది. ఈ పథకం కింద విద్యార్థులకు విద్యనందిస్తున్న రాష్ట్రంలోని 225కుపైగా ప్రైవేటు పాఠశాలలకు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న రూ.40.68 కోట్ల బకాయిలను ప్రభుత్వం విడుదల చేసింది. ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో అమలవుతున్న బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 32 వేల మంది విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియంలో విద్యను అభ్యసించడంతోపాటు వసతి సౌకర్యాన్ని పొందుతున్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోంది.విద్యార్థుల విద్యాభ్యాసానికి ఎలాంటి ఆటంకం కలగకుండా, పాఠశాలలకు చెల్లించాల్సిన బకాయిలను పరిష్కరించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క సహకారంతో రూ.40.68 కోట్ల నిధులను విడుదల చేయడం జరిగింది.

సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి ప్రత్యేక చొరవ

బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం కింద విద్యార్థులకు అందుతున్న విద్య, వసతి సౌకర్యాల్లో ఎలాంటి అంతరాయం కలగకుండా చూడటంతోపాటు, పాఠశాలలకు చెల్లించాల్సిన బకాయిల పరిష్కారానికి సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ప్రత్యేక చొరవ చూపారు. పాఠశాలల యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, పెండింగ్ బకాయిల విడుదలకు అవసరమైన చర్యలను వేగవంతం చేయడంలో మంత్రి కీలకంగా వ్యవహరించారు. ప్రతిభ ఉన్న విద్యార్థులు కేవలం ఆర్థిక పరిస్థితుల కారణంగా నాణ్యమైన విద్యకు దూరం కాకూడదన్న ఉద్దేశంతో ప్రభుత్వం బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకాన్ని అమలు చేస్తోంది. ప్రైవేటు పాఠశాలల్లో విద్య, వసతి, ఇతర అవసరమైన సదుపాయాలను కల్పించడం ద్వారా విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణాన్ని అందిస్తోంది. పాఠశాలలకు బకాయిల విడుదలతో విద్యార్థుల విద్యాభ్యాసానికి మరింత స్థిరత్వం చేకూరడంతోపాటు, పథకం అమలులో భాగస్వాములైన ప్రైవేటు పాఠశాలలకు కూడా ఆర్థికంగా ఊరట లభించనుంది. ప్రభుత్వం చేపడుతున్న ఈ చర్య ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల విద్యా ప్రగతికి మరింత ఊతమిస్తుందని అధికారులు తెలిపారు. ప్రతిభావంతులైన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగానే బకాయిల విడుదల జరిగిందని, విద్యార్థుల భవిష్యత్తుకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి అడ్లూరి పేర్కొన్నారు.

ఇంటి వద్దకే మీ సేవలు..

ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ సేవలు
ప్రారంభమైన నెల రోజుల్లోనే మంచి స్పందన.. 1100కు 3,885 కాల్స్



ముద్ర, హైదరాబాద్: ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మీ సేవా డోర్ స్టెప్ డెలివరీ సేవలకు మంచి స్పందన లభిస్తోంది. ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నాయకత్వంలో ప్రారంభించిన ఈ సేవలకు తొలి నెలలోనే 1100 టోల్ ఫ్రీ నంబర్ కు 3,885 కాల్స్ వచ్చాయి. ఈ సేవల ద్వారా ఆదాయ, కుల, నివాస, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలతో పాటు ఆధార్ నమోదు, ఆధార్ వివరాల సవీకరణ వంటి సేవలను ఇంటి వద్దనే పొందవచ్చు. ఇందుకోసం మీ సేవా కేంద్రాలు లేదా ఆధార్ కేంద్రాలకు వెళ్లి క్యూలలో వేచి ఉండాల్సిన అవసరం లేదు. ప్రజలు 1100 టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చేయడం లేదా మీ సేవా పౌరుల పోర్టల్ ద్వారా అభ్యర్థన నమోదు చేసుకోవచ్చు. అనంతరం నిర్ణీత సమయంలో మీ సేవా ప్రతినిధి ఇంటికి వచ్చి అవసరమైన సేవలను అందిస్తారు.

ప్రస్తుతం ఈ డోర్ స్టెప్ సేవలు క్యూర్ పరిధిలోని ప్రాంతాల్లో మాత్రమే అందుబాటులో ఉన్నాయి. బుక్ చేసుకున్న సేవను బట్టి నిర్ణీత రుసుములు చెల్లించాల్సి ఉంటుంది. ప్రభుత్వ సేవలను సులభతరం చేయడం, ప్రజల సమయాన్ని ఆదా చేయడం, పారదర్శకమైన పాలన అందించడంలో ఈ విధానం కీలకంగా మారుతోంది.

తొలి దశలో 100 శాతం సంస్కరణలు అమలు

నవంబర్ 15 నాటికి రెండో దశ సంస్కరణలు పూర్తి చేయడమే లక్ష్యం



ముద్ర, హైదరాబాద్: తెలంగాణలో వ్యాపార నిర్వహణను సులభతరం చేయడం, నిబంధనలను సరళీకరించడం, వ్యాపార సంస్థలపై అనుసరణ భారాన్ని తగ్గించడమే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన సంస్కరణల అమలుపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సమీక్ష నిర్వహించారు. శుక్రవారం సచివాలయంలో కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి సుకృతి లిఖితో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తొలి దశలో గుర్తించిన 23 ప్రాధాన్య రంగాల్లోనూ 100 శాతం సంస్కరణలు అమలు చేసినట్లు సంజయ్ జాజు తెలిపారు. రాష్ట్ర జన విశ్వాస్ బిల్లును చట్టంగా తీసుకురావడంతో తొలి దశలో మిగిలిన సంస్కరణ కూడా పూర్తయిందని వెల్లడించారు. రెండో దశలో 28 ప్రాధాన్య రంగాలను గుర్తించగా, ఇప్పటివరకు 12 రంగాల్లో సంస్కరణలు అమలు చేసినట్లు వివరించారు. మిగిలిన సంస్కరణలతో సహా రెండో దశలోని అన్ని లక్ష్యాలను 2026 నవంబర్ 15 నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. తెలంగాణలో వ్యాపార అనుకూల వాతావరణాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో సంస్కరణల అమలులో సాధించిన పురోగతిని కేంద్ర కార్యదర్శి సుకృతి లిఖి అభినందించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొని సంస్కరణల అమలుపై చర్చించారు.

రూ.10 నాణేలతో బైక్ కొనుగోలు.. భర్తకు గిఫ్ట్ ఇచ్చిన భార్య



ముద్ర, ఖమ్మం : భర్త కష్టాన్ని చూసి చలించిన భార్య.. ఆయనకు అదిరిపోయే కానుకను ఇచ్చింది. ఖమ్మం జిల్లా వైరా మండలం నారపనేనిపల్లి గ్రామానికి చెందిన తడకమళ్ల విజయరావు, విజయ భార్యాభర్తలు. ఏడాది క్రితం వైరా డ్వాక్రా మండల సమాఖ్య ద్వారా రూ.2 లక్షల రుణం తీసుకుని, మున్సిపాలిటీ ఆఫీస్ ఎదురుగా ఓ టీ స్టాల్‌ను ప్రారంభించారు. విజయరావు ఉదయం నుంచి సాయంత్రం వరకు కాలినడక ప్రభుత్వ కార్యాలయాలతోపాటు పలు వ్యాపార దుకాణాల వద్దకు ఫ్లాస్క్‌లో టీ తీసుకెళ్లి విక్రయిస్తుంటారు. అది చూసిన విజయ.. తన భర్త పడుతున్న కష్టానికి పరిష్కార మార్గం చూడాలనుకుంది. అదే సమయంలో దసరా పర్వదినం సందర్భంగా ద్విచక్రవాహన కొనుగోలుపై ఓ షోరూం నిర్వాహకులు రూ.10 వేల డిస్కౌంట్ ప్రకటించారు. ఎలాగైనా వాహనాన్ని కొని భర్తకు ఇవ్వాలనుకున్న విజయ.. ఏడాది కాలంగా తాను ఆదా చేసిన నాణేలను తీసి లెక్కించింది. రూ.50 వేలు ఉండటంతో ఆ విషయాన్ని భర్తకు తెలిపింది. ఇద్దరూ కలిసి ఆ షోరూం వద్దకు వెళ్లగా, అక్కడి సిబ్బంది నాణేలను చూసి ఆశ్చర్యపోయారు. అయితే, భర్త కష్టాన్ని పోగొట్టేందుకు భార్య ఆలోచనను అభినందించారు. రూ.10 వేల డిస్కౌంట్‌తో వాహనాన్ని వారికి అందించారు.

అసంఘటిత కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక బోర్డులు



ముద్ర, హైదరాబాద్: రాష్ట్రంలోని అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం కోసం హమాలీ, డొమెస్టిక్ వర్కర్స్‌కు ప్రత్యేక సంక్షేమ బోర్డులను త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు శక్తి, గనుల శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. గిగ్, ప్లాట్‌ఫామ్ వర్కర్ల సంక్షేమానికి చట్టపరమైన చర్యలు చేపట్టామని, సంబంధిత నిబంధనలను త్వరలో ప్రకటిస్తామని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన కార్మిక సదస్సులో మంత్రి మాట్లాడుతూ దేశంలో 93 శాతం మంది కార్మికులు అసంఘటిత రంగంలోనే పనిచేస్తున్నారని, వారికి సామాజిక భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. పరిశ్రమల అభివృద్ధితో పాటు కార్మికుల హక్కుల పరిరక్షణ కూడా సమానంగా ముఖ్యమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో గత పదేళ్లుగా ప్రకటించని కనీస వేతనాలను తమ ప్రభుత్వం ప్రకటించిందని పేర్కొన్న మంత్రి, ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా అభివృద్ధి చేస్తూ యువతకు ఆధునిక నైపుణ్యాలు అందిస్తున్నామని చెప్పారు. విదేశీ ఉపాధి అవకాశాలను దృష్టిలో పెట్టుకుని జర్మన్ భాష శిక్షణ కూడా కల్పిస్తున్నట్లు వెల్లడించారు. బలమైన ట్రేడ్ యూనియన్లు, న్యాయమైన వేతనాలు, సామాజిక భద్రతతోనే సమ్మిళిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్, మాజీ ఎంపీ ఖుంతియా, తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్ ఫామ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు షేక్ సలావుద్దీన్‌తో పాటు వివిధ కార్మిక సంఘాల నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

న్యూజెర్సీలో తెలుగు యువతి మృతి

ముద్ర, ఖమ్మం : ఖమ్మం జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. తండ్రితో మాట్లాడిన కొద్దిసేపటికే యువతి అమెరికాలో గుండె పోటుతో మృతి చెందారు. ఖమ్మం వర్తక సంఘం దిగుమతి శాఖ అధ్యక్షులు నల్లమల్ల ఆనంద్ కుమార్తె అక్షిత(26) అమెరికాలో న్యూయార్క్ ఆల్బనీ ప్రాంతంలో నివసిస్తున్నారు. ఎం.ఎస్ చదివేందుకు నాలుగేళ్ల క్రితం అమెరికా వెళ్లిన ఆమె.. సోదరుడు అక్షయతో కలిసి ఉంటూ ఉద్యోగ ప్రయత్నాల్లో ఉన్నారు. అమెరికా కాలమానం ప్రకారం గురువారం రాత్రి 7 గంటల సమయంలో ఇంటి వద్ద వాకింగ్ చేస్తూ తండ్రితో ఫోన్‌లో మాట్లాడారు.కొద్దిసేపటికి సోదరుడు బయటికి వచ్చి చూడగా కింద పడిపోయి అప స్మారక స్థితిలో కనిపించారు.గుండె పోటుతో మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

కరువుపై జిల్లాలవారీగా సమగ్ర కార్యాచరణ రూపొందించాలి



కలెక్టర్లకు తగిన నిధులు అందుబాటులో ఉంచాలి
శాఖల సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలి
మంత్రి కెపైన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి

ముద్ర, హైదరాబాద్ : రాష్ట్రంలో కరువు, ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెపైన్ ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సూచించారు. జిల్లా కలెక్టర్లకు తగిన నిధులను అందుబాటులో ఉంచడంతోపాటు సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. తాగునీటి సరఫరా, సాగునీటి అవసరాలు, పంటల రక్షణ, సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రజలకు సకాలంలో ఉపశమనం అందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు.కరువు, ఎల్‌నినో పరిస్థితులను సమీక్షించి నివారణ చర్యలను సిఫార్సు చేసేందుకు ఏర్పాటైన క్యాబినెట్ సబ్‌కమిటీ తొలి సమావేశం శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగింది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు.క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను ముందుగానే గుర్తించి, సకాలంలో నివారణ చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. ప్రతి జిల్లాలో సమస్యాత్మక ప్రాంతాలు, తలెత్తే నీటి కొరత, వ్యవసాయ అవసరాలను అంచనా వేసి, వాటిని ఎదుర్కొనేందుకు స్పష్టమైన ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు నిరంతర సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు.అత్యవసర పరిస్థితుల్లో కలెక్టర్లు తక్షణమే స్పందించేందుకు అవసరమైన నిధులు వారి వద్ద అందుబాటులో ఉండాలని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సూచించారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుతోపాటు సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో నేటి నుంచి
రెండు రోజుల 'మహిళా జర్నలిస్టుల జాతీయ సదస్సు'

21 రాష్ట్రాల నుంచి హాజరుకానున్న ప్రతినిధులు

ముద్ర, హైదరాబాద్: ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ), మీడియా ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా (MEFI) సంయుక్త ఆధ్వర్యంలో అక్టోబర్ 24, 25 తేదీల్లో హైదరాబాద్‌లో రెండు రోజుల పాటు 'జాతీయ మహిళా జర్నలిస్టుల సదస్సు' నిర్వహించనున్నారు. ఈ సదస్సుకు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) ఆతిథ్యం ఇస్తోంది. బేగంపేటలోని తెలంగాణ పర్యాటక శాఖ హోటల్ 'ది ప్లాజా'లో ఈ సదస్సు జరగనుంది. 21 రాష్ట్రాల నుంచి మహిళా జర్నలిస్టులు ప్రతినిధులుగా హాజరుకానున్నారని టీయూడబ్ల్యూజే అధ్యక్షుడు కె విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి కే రామనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.



సదస్సును ప్రారంభించనున్న హైకోర్టు జస్టిస్

శనివారం జరిగే సదస్సు ప్రారంభ సమావేశానికి తెలంగాణ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి, రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ అధ్యక్షురాలు జస్టిస్ జి. రాధారాణి ముఖ్య అతిథిగా హాజరై కీలకోపన్యాసం చేస్తారు. గౌరవ అతిథులుగా రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొంటారు. ప్రత్యేక అతిథులుగా తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి, కర్ణాటక మీడియా అకాడమీ చైర్‌పర్సన్ ఆయేషా ఖానమ్, మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి హాజరవుతారు. విశిష్ట అతిథులుగా MEFI మేనేజింగ్ ట్రస్టీ, ఐజేయూ మాజీ అధ్యక్షుడు దేవులపల్లి అమర్, ఐజేయూ అధ్యక్షుడు బల్విందర్ సింగ్ జమ్ము, సెక్రటరీ జనరల్ . సోమసుందర్, ఐజేయూ మాజీ అధ్యక్షుడు ఎస్.ఎన్. సిన్హా, ఐజేయూ ఉపాధ్యక్షుడు వై నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొంటారు.

సదస్సు ముఖ్యాంశాలు – ప్రధాన వక్తలు:

రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో మొత్తం ఐదు ప్రత్యేక సెషన్లు ఉంటాయి. మీడియా రంగంలో పనిచేస్తున్న మహిళలు ఎదుర్కొంటున్న వృత్తిపరమైన సవాళ్లు, పని ప్రదేశాల్లో భద్రత, లింగ వివక్ష, పని పరిస్థితులు, సమాన అవకాశాలు, సరైన ప్రాతినిధ్యం మరియు జర్నలిజంలో మహిళల భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించనున్నారు. ఈ సెషన్లలో సీనియర్ జర్నలిస్ట్, సామాజిక కార్యకర్త గీతా శేషు, న్యూస్‌మీటర్ ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ కనిజా గరారి, సీనియర్ ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్ట్ మాలిని సుబ్రమణ్యం, ప్రముఖ జర్నలిస్ట్ ఉమా సుధీర్, ఉస్మానియా విశ్వవిద్యాలయ జర్నలిజం విభాగం మాజీ అధిపతి ప్రొఫెసర్ పద్మజా షా తదితరులు ప్రసంగిస్తారు.

25 న ముగింపు సమావేశం

అక్టోబర్ 25 మధ్యాహ్నం జరిగే ముగింపు సమావేశానికి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రోడ్లు భవనాల శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి. సృజన హాజరవుతారు.

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
www.mudranews.in | @mudranews
శనివారం, 24 అక్టోబర్, 2026
4 వేదిక
Peoples Voice

నా తెలంగాణ కోటి రతనాల వీణ అన్నాడు 'దాశరథి'.. నైజాం పాలనలో 'బండెనక బండి కట్టి'.. పాటలతో ఉద్యమాన్ని రగిలించిన నేల ఇదీ.. తెలంగాణ రక్తంలోనే కవిత్వం ఉంది.. కవులు, కళాకారులకు ఈ నేల పుట్టినిల్లు.. అందుకే మీలోని రచయితను మేల్కొలపండి.. కవితలు, వ్యాసాలు, ఏవైనా సరే.. మేం ప్రచురిస్తాం.. మన 'ముద్ర'లో ఎడిటోరియల్ గా మీ భావాలను వ్యక్తీకరించండి..

వాట్సప్ నం.: 9849623744
మేయిల్: mudradaily@gmail.com


ముసుగు లేని జీవితం

స్వచ్ఛమైన ఆత్మవిశ్వాసానికి ప్రతీక!

మానవ జీవితానికి నిజమైన ఆనందం, అందం, ఆత్మసంతృప్తి తెచ్చేది సంపద .. హోదా కాదు వ్యక్తిత్వం. వ్యక్తిత్వంతో జీవించడం అంటే ?సమాజంలో నలుగురి దృష్టిని ఆకర్షించడం మాత్రమే కాదు. ఎవరూ గ్రహించనప్పుడు కూడా విలువలతో నడుచుకోవడం. ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడం. ప్రలోభాలకు లోనుకాకుండా ప్రతి పరిస్థితిలోనూ ఆలోచనలు, ప్రవర్తన పట్ల నిలకడగా ఉండడమే నిజమైన వ్యక్తిత్వానికి పునాది.

స్వీయ పరిశీలన అనేది వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవడానికి మొదటి మెట్టు. బలాలు, బలహీనతలను స్పష్టంగా ఒప్పుకుంటూ.. ఇతరులను అనుకరించకుండా మనలా మనం ఉండటమే అసలైన నిజాయితీ. సమాజం కోసం లేదా ఇతరుల మెప్పు కోసం ముసుగు వేసుకోకుండా ఉన్నప్పుడే? మనపై మనకు ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. ఆలోచనలకు, మాటలకు, చేసే పనులకు మధ్య పొంతన ఉన్నప్పుడే ప్రవర్తనకు నమ్మకం, బలం చేకూరుతాయి.

ఎంచుకునే నైతిక విలువలే జీవిత ప్రయాణానికి దిక్సూచిగా పని చేస్తాయి. నిజాయితీ, దయ, ధర్మం వంటి సూత్రాలకు కట్టుబడి ఉన్నప్పుడు అనేక సవాళ్లు ఎదురవ్వొచ్చు. అయితే స్వల్పకాలిక ప్రయోజనాల కోసం లేదా సౌకర్యం కోసం మన సూత్రాలను విడిచిపెట్టకుండా.. కష్టసమయాల్లో కూడా నీతిగా నిలబడటమే వ్యక్తి నైతిక దృఢత్వాన్ని చాటుతుంది. విలువల ఆధారంగా తీసుకునే నిర్ణయాలే ఎవరినైనా? ఉన్నత స్థానంలో నిలబెడతాయి.



తప్పు చేసినప్పుడు దాచకుండా అంగీకరించి పూర్తి బాధ్యత వహించే ధైర్యం ఉండడం గొప్ప వ్యక్తిత్వానికి ప్రతీక. ఓటములు లేదా విమర్శలు ఎదురైనప్పుడు ఇతరులను నిందించకుండా? స్వయంగా పాఠాలు నేర్చుకుని ముందుకు సాగాలి. ఇతరుల ఒత్తిళ్లకు తలొగ్గకుండా సరియైన దాని కోసం గొంతు విప్పే మానసిక స్థైర్యమే మనిషిని సమాజంలో ప్రత్యేకంగా నిలబెడుతుంది.

మన వ్యక్తిత్వం ఇతరులతో మనం ఎలా వ్యవహరిస్తామనే దానిపై ఆధారపడి ఉంటుంది. అందరి పట్ల గౌరవం కలిగి ఉండడం, సానుభూతితో స్పందించడం, ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం వంటి లక్షణాలు మనిషి విలువను పెంచుతాయి. స్వార్థాన్ని వీడి సమాజ శ్రేయస్సును కాంక్షించే గుణం, చుట్టూ ఉన్నవారికి అండగా నిలిచే నైజం వ్యక్తిత్వానికి నిజమైన శోభను తీసుకొస్తాయి.

వ్యక్తిత్వంతో బ్రతకడం అనేది ఒక్క రోజులో సాధ్యమయ్యేది కాదు. అది జీవితాంతం సాగే నిరంతర సాధన. రోజూ ప్రవర్తనను సరిదిద్దుకుంటూ పరిణతి చెందుతూ జీవించినప్పుడు జీవితానికి స్పష్టమైన అర్థం, పరిపూర్ణత లభిస్తాయి. అలాంటి ఆత్మ గౌరవంతో కూడిన ప్రయాణం మనశ్శాంతిని ఇవ్వడమే కాదు. నలుగురికీ మార్గదర్శకంగా నిలుస్తుంది.

అంతిమంగా ఎంత సంపాదించాం? ఎంతమంది మెప్పు పొందామనే? దానికంటే స్వచ్ఛమైన మనస్సాక్షితో ఎంత ప్రశాంతంగా జీవించామన్నదే ప్రధానం. నకిలీ ముసుగులతో లభించే తాత్కాలిక ప్రజాదరణ కంటే? నిజాయితీతో నిండిన ఆత్మవిశ్వాసమే జీవితానికి శాశ్వతమైన వెలుగునిస్తుంది. విలువలతో కూడిన వ్యక్తిత్వమే ఇతరులకు అందించే అతిపెద్ద స్ఫూర్తి. కాబట్టి ప్రలోభాలకు లొంగకు. ఆత్మగౌరవాన్ని వీడకు. నిఖార్సైన మనుషులుగా జీవిద్దాం. జీవితాన్ని సమాజానికి ఉన్నతమైన నిదర్శనంగా మలుచుకుందాం.



ప్రొటీన్ ఎంత తీసుకోవాలి

ప్రోషకాహారంలో ప్రోటీన్ కూడా కీరోల్ పోషిస్తుంది. మన బాడీలో ఎన్నో విధులకి హెల్ప్ చేసే ప్రోటీన్ మన ప్లేట్‌లో ఉండాల్సిందే. దీనిని సరైన విధంగా తీసుకుంటేనే మనకి ఆయా లాభాలు ఉంటాయి. ప్రోటీన్ ఎక్కువగా తీసుకున్నా, తక్కువగా తీసుకున్నా చాలా సమస్యలొస్తాయి. అందుకే, సరైన మోతాదులోనే తీసుకోవాలి. దీనికోసం కొన్ని ముఖ్య విషయాలని షేర్ చేస్తున్నారు డైటీషియన్ గౌసియా అజీజ్(కన్సల్టెంట్, HOD, న్యూట్రిషన్ అండ్ డైటెటిక్స్,స్పర్శ్ హాస్పిటల్ యలహంక). ప్రోటీన్ తీసుకోవాలని తీసుకోవడం కాదు. అసలు ఎంత పరిమాణంలో తీసుకోవాలి. తీసుకోవడానికి సరైన పద్ధతి ఏంటో తెలుసుకోండి.

ఎంత పరిమాణంలో తీసుకోవాలి?

ప్రోటీన్‌ని ఎవరు ఎంత పరిమాణంలో తీసుకోవాలనేది వ్యక్తిగతమైనవి. అందరూ ఒకే పరిమాణంలో తీసుకోవద్దు.కేవలం శరీర బరువుని బట్టి ప్రోటీన్ తీసుకోవడం సరైంది కాదు. ప్రోటీన్ అవసరాలనేవి పూర్తిగా వ్యక్తిగతం. ఆరోగ్యంగా ఉండేవారు వారి వయసు, శరీర బరువు, వారు చేసే పనితో పాటు ఆరోగ్య పరిస్థితిని బట్టి ప్రోటీన్ పరిమాణం తెలుసుకుని తినాలి.

రెసిస్టెన్స్ ట్రైనింగ్ చేసేవారికి

రెగ్యులర్‌గా రెసిస్టెన్స్ ట్రైనింగ్ చేసేవారికి, ఎలాంటి పనులు చేయని వారికంటే ఎక్కువ ప్రోటీన్ అవసరమవుతుంది. ఇక పెద్దవారికి కూడా కండరాల బలం కోసం సరైన మోతాదులో ప్రోటీన్ తీసుకోవాలి. అలా అని ఎక్కువగా ప్రోటీన్ తీసుకుంటే కండరాలు పెరుగుతాయని చెప్పలేం. మనం తీసుకునే ఫుడ్ క్వాలిటీ, తీసుకునే మీల్స్‌లో ప్రోటీన్ శాతం, రెసిస్టెన్స్ వర్కౌట్, సరైన రెస్ట్ అనేవి చాలా ముఖ్యం.

ఎంత పరిమాణంలో ప్రోటీన్

మనం తీసుకునే ప్రోటీన్ పోర్షన్ అనేది పదార్థాలని బట్టి మారుతుంటుంది. రోజూ 10 గుడ్లు, 200 గ్రాముల చేపలు, 400 గ్రాముల చికెన్ తింటే ఎక్కువ ప్రోటీన్ అందుతుంది. కానీ, ఇది అందరికీ అవసరం లేదు. ఇలానే ప్రోటీన్ ఎక్కువగా తీసుకుంటే ఫైబర్ ఎక్కువగా ఉండే ఫుడ్స్‌ని తీసుకోలేం. పండ్లు, కూరగాయలు, గ్రెయిన్స్, ఇతర ముఖ్య పోషకాలని తీసుకోవడానికి వీలవ్వదు.

ఎవరు జాగ్రత్తగా ఉండాలి?

ప్రోటీన్ తీసుకోవడం మంచిదే. కానీ, ఎక్కువగా తీసుకుంటే చాలా సమస్యలొస్తాయి. ముఖ్యంగా, ఆల్రెడీ కిడ్నీ, లివర్ ప్రాబ్లమ్స్, ఇతర సమస్యలు ఉన్నవారు ప్రోటీన్ విషయంలో ఆలోచించాలి. డాక్టర్ సలహాతోనే ఎంత పరిమాణంలో తీసుకోవాలి? ఏం తీసుకోవాలని తెలుసుకుని మరీ తినాలి. ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి సరైన మార్గదర్శకత్వం అనేది అవసరం.

కండరాల పెరుగుదల కోసం

ప్రోటీన్ తీసుకుంటే కండరాలు బలంగా ఉంటాయి. నిజమే. కానీ, అందరూ ఒకేలా ప్రోటీన్ తీసుకోవడమనేది సరైంది కాదు. ఎవరి ఆరోగ్య పరిస్థితి, వారి వయసు, ఇతర అంశాల ఆధారంగా ప్రోటీన్‌తో పాటు బ్యాలెన్స్‌డ్ డైట్ మెంటెయిన్ చేస్తూ కేలరీలని సరిగ్గా తీసుకోవాలి. అలానే మంచి వర్కౌట్ కూడా కండరాల ఆరోగ్యానికి హెల్ప్ చేస్తుంది. సమయం తెలుగు సంప్రదించిన వైద్య నిపుణులు

అన్నం, రోటీలతో కొలెస్ట్రాల్

పెరుగుతుందా

1020 మందిపై ఒక పరిశోధన జరిగింది. అందులో ఒకే రకమైన ఆహారపు అలవాటు, వ్యక్తుల జన్యుపరమైన సున్నితత్వాన్ని బట్టి ఎఫెక్ట్ చూపుతుందని తాజా ఓ అధ్యయనం చెబుతోంది. అధికంగా జన్యుపరమైన ప్రమాదం ఉన్నవారిలో నాసిరకం ఆహార నాణ్యత అనేది చెడు కొలెస్ట్రాల్‌తో సంబంధం కలిగి ఉందని చెబుతున్నారు. అయితే, ఇది కేవలం పరిశీలనాత్మక అధ్యయనం మాత్రమే. కాబట్టి, ఆహారపు అలవాట్లలో మార్పులు ఈ తేడాలకి కారణాలని నిరూపణ కాలేదని డాక్టర్ చెబుతున్నారు. దీని గురించి మరికొన్ని విషయాలని తెలుసుకుందాం.

ఏదైనా సమస్య వచ్చినప్పుడు దానికి కారణం ఒకే ఒక్క ఫుడ్ అనుకోవడం సరికాదు. అలా కాకుండా మొత్తం ఫుడ్ క్వాలిటీని మెరుగ్గా మార్చుకోవాలని డాక్టర్ చెబుతున్నారు. ప్రాసెస్డ్ ఫుడ్ ఎక్కువగా తీసుకుంటూ పప్పులు, కూరగాయలు, పండ్లు, ప్రోటీన్స్ లేని భోజనం వల్ల పోషకాహార లోపం వస్తుంది.

మెయిన్ ఫుడ్ మానేయాలా

మనం ఎక్కువగా తీసుకునేది అన్నం, రోటీ. ఇవి రెండింటిని మనం పూర్తిగా మానేయాల్సిన అవసరం లేదు. కానీ, వాటిని తినే పద్ధతి తెలిసి తీరాలి. మనం ఎంత తింటున్నాం, ఏయే పదార్థాలతో కలిపి తింటున్నామనేది తెలుసుకొని తినాలి. తెలియకుండా అన్నం ఎక్కువగా తిన్నా, రోటీలు ఎక్కువగా తిన్నా సమస్య రాక మానదు.



ఏమేం తినాలి?

మనం పప్పులు, బీన్స్, శనగలు, కూరగాయలు, తగినంత ప్రోటీన్ ఫుడ్స్ తీసుకోవాలి. హోల్‌గ్రెయిన్స్‌ని ఎక్కువగా తీసుకోవాలి. జ్యూస్‌లు తాగే బదులు పండ్లని పూర్తిగా తినాలి. నట్స్ అండ్ సీడ్స్‌ని తగిన మొత్తంలో తీసుకోవాలి. ఫైబర్ ఫుడ్ తీసుకోవాలి. పోషకాలన్నీ మన బాడీకి అందుతున్నాయా లేదా చెక్ చేసుకుని తినడం అలవాటు చేసుకోవాలి.

ఏం తీసుకోకూడదు

కొవ్వులు ఎక్కువగా ఉండే ఫుడ్స్‌ని తగ్గించాలి. ట్రాన్స్‌ఫ్యాట్స్‌కి దూరంగా ఉండాలి. జంక్ ఫుడ్, షుగరీ డ్రింక్స్, ఆయిలీ ఫుడ్స్‌ని తగ్గించాలి. చాలా మంది ఎక్కువగా బేకరీ ఫుడ్స్, స్నాక్స్, చిప్స్ వంటి వాటిని ఎక్కువగా తీసుకుంటారు. కానీ, వాటిని తగ్గిస్తేనే కొలెస్ట్రాల్ తగ్గుతుంది. అలా కాకుండా ఇష్టంగా మనం ఏది పడితే అది కొలెస్ట్రాల్‌ని పెంచి ఇతర సమస్యలకి కూడా కారణమవుతుంది.

వంశపారంపర్యంగా వస్తుందా

కొలెస్ట్రాల్ అనేది వంశపారంపర్యంగా వస్తుందనే విషయంలో నిజం లేదు. కానీ, అవసరమైనప్పుడు మాత్రం సరైన ట్రీట్‌మెంట్ తీసుకుంటూ సరైన ఫుడ్ తీసుకోవాలి. అంతేకాకుండా కుటుంబ చరిత్రని బట్టి జాగ్రత్తలు తీసుకోవాలి. డాక్టర్ సలహాతో లిపిడ్ టెస్ట్ చేయించుకోవాలి. ఈ అధ్యయనం సాధారణ జన్యు పరీక్షల అవసరాన్ని నిరాకరించదు. పోషణ కోసం ఇప్పటికే ఉన్న ఫలితాలని పరిగణనలోకి తీసుకోవాలి.



మైక్రో వెడ్డింగ్స్‌పై యువత ఆసక్తి!

పెళ్లంటే నూరేళ్ల పంట.. జీవితంలో ఒకేసారి చేసుకుంటాం కాబట్టి కోట్లల్లో ఖర్చు పెట్టాలి అనుకునే రోజులు మెల్లగా మారిపోతున్నాయి. ఒకప్పుడు ఆ దంబరాలకు, గ్రాండ్ వెడ్డింగ్స్‌కు ఇచ్చిన ప్రాధాన్యతను ఇప్పుడు పక్కన పెడుతున్నారు. ఈ కాలం యువత లగ్జరీ కంటే కూడా మనసుకు నచ్చిన వారితో ప్రశాంతంగా పెళ్లి చేసుకోవడానికే ఇష్టపడుతున్నారు. అందుకే ఇప్పుడు 'మైక్రో వెడ్డింగ్స్' వైపు ట్రెండ్ వేగంగా మారుతోంది.

ఒకప్పటి భారీ ఖర్చులు.. అప్పుల బాధలు

ఇంతకుముందు పెళ్లి అంటే మినిమం రూ.30 లక్షల నుంచి రూ.70 లక్షల వరకు ఖర్చు పెట్టాల్సి వచ్చేది. ప్రీ-వెడ్డింగ్ షూట్స్, హల్దీ, మెహందీ, సంగీత్ అంటూ ఫంక్షన్ల లిస్ట్ సాగిపోయేది. ఈ భారీ ఖర్చుల కోసం మధ్యతరగతి తల్లిదండ్రులు జీవిత కాలం సంపాదించిన డబ్బు ఖర్చు పెట్టడమో, లేదా పొలాలు, ఇళ్లు, స్థలాలు అమ్మడమో చేసేవాళ్లు. పెళ్లి అయిపోయాక అప్పుల పాలై ఇబ్బంది పడేవాళ్లు కొందరు.

పేరెంట్స్‌ను మోటివేట్ చేస్తున్న పిల్లలు

ఇప్పుడు యువత ఆలోచన పూర్తిగా ప్రాక్టికల్‌గా ఉంది. మా పెళ్లి కోసం ఆస్తులు అమ్మొద్దు.. ఆ స్థలంలోనే ఒక చిన్న ఇల్లు కట్టుకుందాం. అక్కడే సింపుల్‌గా పెళ్లి చేసేయండి అంటూ పిల్లలే తమ తల్లిదండ్రులకు నచ్చజెబుతున్నారు. ఇక అనవసరపు హంగూ ఆడంబరాలకు డబ్బులు తగలేయడం కంటే, ఆ డబ్బును భవిష్యత్తు కోసం దాచుకోవడం బెటర్ అని ఫిక్స్ అవుతున్నారు.

వేల మంది ఎందుకు? మనవాళ్లు ఉంటే చాలు

పెళ్లికి 2000 మందిని, 4000 మందిని పిలిచినా.. వాళ్లు వచ్చి భోజనం చేసి, వంటలు బాగున్నాయో లేదో అని మాట్లాడుకుని వెళ్ళిపోతారు. కానీ రేపు మనకు ఏదైనా కష్టం వస్తే నిలబడేది ఎవరు? మనకు ఎవరు సహాయం చేయరు. అందుకే, రేపు పొద్దున మనకు తోడుగా ఉండే మనకు అత్యంత సన్నిహితులైన ఒక 50 నుంచి 100 మందిని మాత్రమే పిలిచి పెళ్లి చేసుకోవాలని యువత కోరుకుంటోంది.

మైక్రో వెడ్డింగ్ అంటే ఏంటి?

మైక్రో వెడ్డింగ్ అంటే పెళ్లిని క్యాన్సిల్ చేసుకోవడం కాదు. కేవలం పరిమిత సంఖ్యలో అతిథులను పిలిచి, ఆత్మీయంగా, ఎంతో అందంగా జరుపుకోవడం. ఇక దీనివల్ల ఖర్చు విపరీతంగా తగ్గుతుంది. వచ్చిన ప్రతి ఒక్కరితోనూ పెళ్లి కూతురు, పెళ్లి కొడుకు సరదాగా సమయం గడపడానికి, మాట్లాడటానికి వీలవుతుంది.

ఓట్స్ తింటే చెడు కొలెస్ట్రాల్

తగ్గుతుందా?



యూనివర్శిటీ ఆఫ్ బాన్ అధ్యయనం ప్రకారం ఓట్స్ మన బాడీలోని చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తుంది. రెండు రోజుల పాటు ఓట్స్ తీసుకుంటే చెడు కొలెస్ట్రాల్ దాదాపు 10 శాతం తగ్గిందని పరిశోధకులు చెబుతున్నారు. నేచర్ కమ్యూనికేషన్స్ జర్నల్‌లో ఈ పరిశోధన గురించి కొన్ని ముఖ్య అంశాలని ప్రచురించారు. ఓట్స్ గురించిన జరిగిన ప్రయోగం లో రెండు రోజుల పాటు ఓట్‌మీల్‌తో కూడిన లో కేలరీ ఫుడ్ తీసుకున్నారు. రెండు రోజుల తర్వాత వారిని పరీక్షించగా కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గినట్లుగా గుర్తించారు. అంతేకాకుండా, ఓట్స్ ఏ పరిమాణంలో తీసుకోవాలి.కొలెస్ట్రాల్ తగ్గడంతో పాటు ఏయే లాభాలు ఉన్నాయి. వివరాలన్నింటి గురించి క్లియర్‌గా అధ్యయనంలో పేర్కొన్నారు.

ఓట్స్‌పై జరిగిన పరిశోధనలో ప్రయోగంలో పాల్గొన్నవారు మెటబాలిక్ సిండ్రోమ్‌తో బాధపడ్డారు. అంటే అధికబరువు, అధిక రక్తపోటు, రక్తంలో పెరిగిన గ్లూకోజ్, లిపిడ్ లెవల్స్ కలయిక. అలాంటివారు రెండ్రోజుల పాటు ఓట్స్‌తో కూడిన కేలరీలు తగ్గించిన ఆహారాన్ని తీసుకోగా వారి కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గాయి. అయితే, ఆరు వారాల తర్వాత మాత్రం ఈ ఎఫెక్ట్ అలానే ఉంది. ఈ ఆహారం పేగుల్లోని సూక్ష్మజీవుల్ని ఎఫెక్ట్ చేసినట్లుగా తెలుస్తోంది.

రోజుకి 300 గ్రాముల ఓట్స్

పరిశోధనలో పాల్గొన్నవారు ముందుగా నీటిలో ఉడకబెట్టిన ఓట్స్‌ని మాత్రమే రోజుకి 3 సార్లు తీసుకున్నారు. తమ భోజనంలో కొన్ని పండ్లు, కూరగాయలు మాత్రమే తీసుకున్నారు. మొత్తం 32 మంది ఆడ, మగవారు ఓట్స్ ఆధారిత ఫుడ్‌ని తీసుకున్నారు. వారు రెండు రోజుల పాటు ఓట్స్ బేస్డ్ ఫుడ్ అంటే వారు రోజూ తినే కేలరీల్లో సగం మాత్రమే తీసుకున్నారు. ఓట్స్ తీసుకోవడం వల్ల పేగుల్లోని కొన్ని రకాల బ్యాక్టీరియా సంఖ్య పెరిగిందని పరిశోధకులు చెబుతున్నారు. ఇది జీవక్రియ చేయడంలో హెల్ప్ చేసే పేగు బ్యాక్టీరియా. ఈ బ్యాక్టీరియా కారణంగా పేగులలోని కణాలకి శక్తి అంది వాటి పనులు మరింత మెరుగ్గా మారుతాయి.

ఏం తేలిందంటే

ఓట్స్ బేస్డ్ ఫుడ్ తీసుకున్నవారిని పరీక్షించగా వారిలో హానికరమైన చెడు కొలెస్ట్రాల్ లెవల్స్ 10 శాతం వరకూ తగ్గింది. అయితే, దీనిని మనం మెడిసిన్‌కి ఆల్టర్నేటివ్‌గా మాత్రం చూడొద్దని పరిశోధకులు చెబుతున్నారు. పరిశోధనలో పాల్గొన్న వారు రెండు కిలోల బరువు కూడా తగ్గినట్లుగా గుర్తించారు.

చెడు కొలెస్ట్రాల్‌తో వచ్చే సమస్యలు


చెడు కొలెస్ట్రాల్ మన బాడీకి అస్సలు మంచిది కాదు. రక్తంలో చెడు కొలెస్ట్రాల్ పెరిగితే రక్తనాళాల గోడలలో పేరుకుపోయి ప్లాక్‌గా ఏర్పడి రక్తనాళాలను ఇరుకుగా చేస్తాయి. ఒత్తిడి, బీపి పెరగం వల్ల పేరుకుపోయిన కొవ్వు నిక్షేపాలు పగిలి ఆ ప్రాంతంలో రక్తం గడ్డకట్టి రక్తనాళాలు మూసుకుపోతాయి. ఈ కారణంగానే గుండెపోటు, పక్షవాతం కూడా రావొచ్చు.

ఆరువారాల కంటే రెండ్రోజులు మేలు

ఇక్కడ మరో విషయాన్ని గురించి కూడా పరిశోధకులు చెబుతున్నారు. ఆరువారాల పాటు తక్కువ పరిమాణంలో ఓట్స్ తినడం కంటే రెండ్రోజుల పాటు ఎక్కువ పరిమాణంలో ఓట్స్ తింటే మేలు జరుగుతుందని ఓట్స్ ఆధారిత ఫుడ్ పాజిటీవ్ ఎఫెక్ట్స్ అనేవి 6 వారాల తర్వాత కూడా స్పష్టంగా కనిపించేవి. ఓట్స్‌లోని బీటా గ్లూకాన్ అనే ఫైబర్, పాలీఫెనాల్స్ గట్ బ్యాక్టీరియాతో కలిసి ఫెరులిక్ యాసిడ్ వంటి పదార్థాలను ఉత్పత్తి చేయడం వల్ల కొలెస్ట్రాల్ కంట్రోల్‌లోకి వస్తుందని చెబుతున్నారు.

ఇతర లాభాలు

ఓట్స్ తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గడమే కాకుండా బరువు తగ్గడం, హైబీపి కంట్రోల్ అవ్వడం జరుగుతుంది. అయితే, ఓట్స్ గురించి మెరుగైన ఫలితాల గురించి తెలుసుకోవడానికి ఇంకా పరిశోధనలు కొనసాగుతూనే ఉన్నాయి. అందుకే, ఓట్స్ తీసుకుంటే కొలెస్ట్రాల్ కంట్రోల్ అవుతుందని మెడిసిన్ బదులు అవే తీసుకోవడం సరిలేని లైఫ్‌స్టైల్ లీడ్ చేయడం కాకుండా, ఓట్స్‌ని ఓ సహాయకారిగా మాత్రమే తీసుకోవాలి. ముఖ్యంగా మీ పరిస్థితిని బట్టి డైటీషియన్ లేదా డాక్టర్‌ని కలిసి ఏ డైట్ సూచిస్తే దానిని ఫాలో అవ్వడం ముఖ్యమని గుర్తించండి.



సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
శనివారం 24.10.2026
www.mudranews.in | @mudranews

జొన్న రొట్టెలతో షుగర్ నియంత్రణకు ఉపయోగకరం

జొన్నల్లోని ఫైబర్ జీర్ణక్రియను నెమ్మదింపజేయడంలో సహాయపడుతుంది. దీంతో రక్తంలో చక్కెర స్థాయిల నియంత్రణకు తోడ్పడవచ్చు. అయితే మధుమేహం ఉన్నవారు తీసుకునే పరిమాణంపై శ్రద్ధ వహించాలి.



జవహర్‌నగర్ డంప్‌యార్డును తరలించాల్సిందే

25న రౌండ్ టేబుల్ సమావేశం
27న భారీ పాదయాత్ర
అవసరమైతే సకల జనుల సమ్మె చేపడతాం
ఎంపీ ఈటల రాజేందర్



ముద్ర, మేడ్చల్ మల్కాజిగిరి, అక్టోబర్ 23: జవహర్‌నగర్ డంపింగ్ యార్డును తరలించే వరకు పోరాటం ఆపేది లేదని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. శుక్రవారం దమ్మాయిగూడలోని సాయి భవాని ఫంక్షన్ హాల్‌లో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్నాహక సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ డంప్‌యార్డు నుంచి వెలువడుతున్న దుర్వాసన, కలుషిత జలాలతో పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాలుష్యం కారణంగా ప్రజలు శ్వాసకోశ వ్యాధులు, క్యాన్సర్ వంటి అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారని ఆరోపించారు. డంప్‌యార్డు సమస్యను పార్లమెంట్‌లో ప్రస్తావించడం తోపాటు కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని స్వయంగా కలిసినా సమస్య పరిష్కారం కాలేదని విమర్శించారు.ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఈ నెల 25న రౌండ్ టేబుల్ సమావేశం, 27న భారీ పాదయాత్ర నిర్వహిస్తామని, అవసరమైతే సకల జనుల సమ్మె చేపడతామని హెచ్చరించారు.బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ జవహర్‌నగర్ ప్రజల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఈటల రాజేందర్‌తో కలిసి పాదయాత్రలో పాల్గొంటానని ప్రకటించారు. సమావేశంలో బీజేపీ నాయకులు మోహన్‌రెడ్డి, డాక్టర్ ఎస్. మల్లారెడ్డి, రవినాయక్, బుద్ధి శ్రీనివాస్, డీ. గిరివర్ధన్‌రెడ్డి, వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఏనుగు సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాణసంచా కర్మాగారంలో పేలుడు.. నలుగురు మృతి






ముద్ర, పాట్నా : బాణసంచా కర్మాగారంలో అగ్నిప్రమాదం జరిగింది. ఒక భవనంలో నిల్వ ఉంచిన బాణసంచాకు నిప్పు అంటుకోవడంతో వరుస పేలుళ్లు సంభవించాయి. ఆ సమయంలో పలువురు కార్మికులు లోపల ఉన్నారు. ఈ నేపథ్యంలో చాలా మంది మరణించినట్లు అనుమానిస్తున్నారు. (firecracker factory explodes) అయితే ఇప్పటి వరకు నలుగురు మరణించినట్లు అధికారులు తెలిపారు. బీహార్‌లోని సివాన్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. మహమ్మద్ అమీరుద్దీన్ మియాన్‌కు చెందిన బాణసంచా యూనిట్, నిల్వ ఉంచిన భవనంలో అగ్నిప్రమాదం జరిగింది. నిల్వ ఉంచిన బాణసంచాకు మంటలు వ్యాపించడంతో వరుస పేలుళ్లు సంభవించాయి. పేలుళ్ల తీవ్రతకు బిల్డింగ్ ముందు భాగం కూలిపోయింది. ఆ శిథిలాలు రోడ్డుపై పడ్డాయి. సుమారు రెండు గంటల పాటు పేలుళ్లు కొనసాగాయి. దీంతో చుట్టుపక్కల ప్రాంతంలో నివసించే ప్రజలు భయాందోళన చెందారు.కాగా, అగ్నిప్రమాదం జరిగినప్పుడు ఆ ఇంట్లో పలువురు ఉన్నట్లు సమాచారం. దీంతో ఈ ప్రమాదంలో చాలా మంది మరణించి ఉంటారని అనుమానిస్తున్నారు. బాణసంచా పేలుళ్ల తీవ్రత కారణంగా కొన్ని మృతదేహాలు గుర్తుపట్టలేనంతగా ఛిద్రమైనట్లు సమాచారం.అయితే ఇప్పటి వరకు నలుగురు మరణించినట్లు అధికారులు నిర్ధారించారు. పోలీసులు, ఫైర్ సిబ్బంది అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అగ్నిప్రమాదానికి దారితీసిన పరిస్థితులు, ప్రాణనష్టం, అధికారుల చర్యల వివరాలు తెలియాల్సి ఉన్నది.

అమెరికాలో భార్యను హత్య చేసిన భారత సంతతి వ్యక్తి

ఐసీఈ ఏజెంట్లు ఆమెను కిడ్నాప్ చేసినట్లు ఆరోపణ





ముద్ర, వాషింగ్టన్: అమెరికాలో నివసిస్తున్న భారత సంతతి వ్యక్తి తన భార్యను హత్య చేశాడు. అయితే ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఐసీఈ) ఏజెంట్లు ఆమెను అపహరించినట్లు అతడు ఆరోపించాడు. ఈ మేరకు పోలీసులకు అబద్ధం చెప్పాడు. అయితే ఆ వ్యక్తే తన భార్యను చంపినట్లు పోలీసుల దర్యాప్తులో బయటపడింది. భారత సంతతికి చెందిన 28 ఏళ్ల గురిందర్ గిల్, 30 ఏళ్ల జాస్మిన్ గిల్ భార్యాభర్తలు. కాలిఫోర్నియాలోని శాక్రమెంటోలో నివసిస్తున్న ఈ దంపతులకు 8 నెలల కుమారుడు ఉన్నాడు. కాగా, సెప్టెంబర్ 30న శాక్రమెంటోలోని నివాసంలో చివరిసారిగా జాస్మిన్ కనిపించింది. నాలుగు రోజుల తర్వాత ఆమె అదృశ్యమైనట్లు బంధువు ఒకరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో భర్త గురిందర్ గిల్‌ను పోలీసులు ప్రశ్నించారు. అయితే తన భార్య ఇంట్లో మెయిల్ చూస్తుండగా వలస నిబంధనల ఉల్లంఘనల అనుమానంతో ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఐసీఈ) అధికారులు ఆమెను అదుపులోకి తీసుకుని తీసుకెళ్లారని పోలీసులకు అతడు చెప్పాడు. అయితే పోలీస్ అధికారులు ఐసీఈని సంప్రదించగా గురిందర్ అబద్ధం చెప్పినట్లు తేలింది. భార్య జాస్మిన్, అతడి మధ్య విడాకులు, పిల్లల సంరక్షణ హక్కుల వివాదం కొనసాగుతున్నట్లు వారు తెలుసుకున్నారు. అక్టోబర్ 1న, ఎల్ డొరాడో కౌంటీలో కాలిన మానవ అవశేషాలను పోలీసులు గుర్తించారు. ఆ అవశేషాలు జాస్మిన్‌వే అని నిర్ధారించారు. ఈ నేపథ్యంలో భర్త గురిందర్‌ను అదుపులోకి తీసుకుని విచారించారు. అతడిపై హత్య కేసు నమోదు చేసిన తర్వాత అక్టోబర్ 14న అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. మరోవైపు జాస్మిన్ హత్య విషయం తెలుసుకున్న భారత్‌లోని ఆమె కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. ఎనిమిది నెలల పసిబిడ్డకు తల్లి అయిన ఆమె జీవితం 30 ఏళ్లకే ముగిసిపోవడంపై విచారం వ్యక్తం చేశారు. జాస్మిన్ చిన్న వయసులోనే తన తండ్రిని కోల్పోయిందని భారత్‌లో నర్సుగా పనిచేస్తున్న ఆమె తల్లి సుఖ్వీందర్ కౌర్ తెలిపారు. తన కుమార్తెను ఆమె భర్త ఎంతో క్రూరత్వానికి గురిచేసినట్లు ఒక వీడియోలో ఆమె ఆరోపించారు. జాస్మిన్ పార్థివదేహాన్ని భారత్‌కు తీసుకువచ్చేందుకు 'గోఫండ్‌మీ' ద్వారా నిధులు సేకరిస్తున్నారు.

జోర్డాన్ చర్చిలో ఏకే-47 రైఫిల్‌తో కాల్పులు

ఏడుగురు మృతి.. 10 మందికి గాయాలు



ముద్ర, జోర్డాన్: పశ్చిమాసియా దేశమైన జోర్డాన్‌లోని ఒక చర్చిలో జరిగిన కాల్పులు ఘటనలో ఏడుగురు మరణించారు. 10 మంది గాయపడ్డారు. ఈ ఘటన జోర్డాన్ రాజధాని అమ్మాన్ పట్టణానికి, దక్షిణాన 90 మైళ్ల దూరంలో ఉన్న కరాక్ ప్రావిన్స్‌లో శుక్రవారం జరిగిందని స్థానిక పబ్లిక్ సెక్యూరిటీ ఏజెన్సీ వెల్లడించింది. కరాక్ గవర్నరేట్ వద్ద గల హామాద్ అనే చర్చిలో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ఈ కాల్పులకు తెగబడ్డాడు. ఒక అంత్యక్రియల కార్యక్రమం జరుగతుండగా కాల్పులు జరిపాడు. వెహికల్‌లో వచ్చిన దుండగులు తమ వద్ద ఉన్న తుపాకులతో కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ఏడుగురు మరణించారని జోర్డాన్ ప్రభుత్వ ప్రతినిధి మొహమ్మద్ అల్ మొమాని వెల్లడించారు. మరో 10 మంది గాయపడ్డారు. వారిని అధికారులు స్థానిక ఆస్పత్రులకు తరలించి, చికిత్స అందిస్తున్నట్లు వెల్లడించారు. స్థానికులు, ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. గుర్తు తెలియని దుండగులు ఏకే-47 కలాష్నికోవ్ రైఫిల్‌తో కాల్పులకు పాల్పడ్డట్లు తెలిపారు. కొన్ని నిమిషాలపాటు నిందితులు విచక్షణారహితంగా ఈ కాల్పులు జరిపినట్లు వెల్లడించారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న స్థానిక రక్షణ, సహాయక బృందాలు ఘటనా స్థలికి చేరుకున్నాయి. సహాయక చర్యలు ప్రారంభించాయి. అయితే, కాల్పులకు పాల్పడింది ఎవరు.. వారు ఎందుకు ఈ చర్యకు పాల్పడ్డాడు అనే విషయాలపై ఇంకా స్పష్టత లేదు. ప్రస్తుతం ఈ ఘటనపై విచారణ జరుగుతోందని ప్రభుత్వం తెలిపింది.

టిబెట్ భూకంపంలో 16 మంది మృతి

339 ఇండ్లు ధ్వంసం

ముద్ర, బీజింగ్: టిబెట్‌లో గురువారం రాత్రి భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై ఆ తీవ్రత 7గా నమోదు అయ్యింది. ఆ భూకంపం వల్ల 16 మంది మృతిచెందారు. సుమారు 46 మంది గాయపడ్డారు. దాదాపు 339 ఇండ్లు వరకు నేలమట్టం అయినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. శిథిలాలను తొలగిస్తున్నారు. నాగకు ప్రాంతంలో భూమి కంపించింది. రాజధాని లాసాకు ఈశాన్య దిక్కున ఈ ప్రాంతం ఉంది. అనేక ప్రాంతాల్లో రోడ్డు మార్గం దెబ్బతింది. విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. కొండ ప్రాంతాల్లోని గ్రామాలు ఇబ్బందిపడుతున్నాయి. గ్రామాలకు విద్యుత్తు సరఫరా ఆగిపోయింది. భూకంప ప్రభావిత ప్రాంతంలో సుమారు 1600మంది స్థానికులు రెస్క్యూ ఆపరేషన్‌లో నిమగ్నమయ్యారు. 100 ప్రీఫ్రాబ్రికేటెడ్ హౌజింగ్ యూనిట్లు , 3000 టెంట్లను పంపించారు. ఫ్లాష్‌లైట్లు, వింటర్ దుస్తుల్ని తరలించారు. ఆ ప్రాంతం మీదుగా వెళ్లే రైళ్లను ఆపేశారు. జాతీయ రహదారి 317ని స్వల్పంగా మూసివేశారు. భూకంపం సంభవించిన ప్రాంతాల్లో రాబోయే రోజుల్లో స్వల్పంగా మంచుకురవనున్నట్లు వాతావరణ శాఖ అధికారులు చెప్పారు.

శక్తి నగర్‌లో మట్టి రోడ్డు నిర్మాణం



ముద్ర, కూకట్‌పల్లి : ఖైతలాపూర్ డివిజన్ పరిధిలోని శక్తి నగర్, వైట్ వాటర్ అపార్ట్‌మెంట్స్ వద్ద గత 15 సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉన్న రహదారి సమస్యకు ఎట్టకేలకు తాత్కాలిక పరిష్కారం లభించింది. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు చొరవతో ఈ రోడ్డు సమస్య కొలిక్కి వచ్చింది. గత వారం స్థానిక డివిజన్ అధ్యక్షుడు తిరుపతి రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించిన ఆయన, రహదారి నిర్మాణానికి ఉన్న అడ్డంకులను తొలగించేందుకు కృషి చేయడమే కాకుండా, తాత్కాలికంగా మట్టి రోడ్డు నిర్మించేందుకు తనవంతు పూర్తి సహకారాన్ని అందించారు.ఈ క్రమంలో శుక్రవారం వడ్డేపల్లి రాజేశ్వరరావు డివిజన్ నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి నూతనంగా నిర్మించిన మట్టి రోడ్డును లాంఛనంగా ప్రారంభించారు. ఎన్నో ఏళ్లుగా రహదారి సౌకర్యం లేక తీవ్ర అవస్థలు పడుతున్న తమకు ఈ రోడ్డు నిర్మాణంతో కొంత ఉపశమనం లభించిందని కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో కాలనీ అభివృద్ధికి పాటుపడుతున్న వడ్డేపల్లి రాజేశ్వరరావు కి అండగా ఉంటామని ప్రజలు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథి వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ... "ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం మనందరి బాధ్యత. గత 15 సంవత్సరాలుగా రహదారి సౌకర్యం లేక స్థానిక ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి, కనీస రవాణా సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతోనే అందుబాటులో ఉన్న మార్గాల ద్వారా ఈ మట్టి రోడ్డును నిర్మించాం. శక్తి నగర్ కాలనీ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా ముందుంటాం" అని తెలిపారు. ఈ సందర్భంగా రోడ్డు నిర్మాణంలో శ్రమించిన డివిజన్ అధ్యక్షుడు తిరుపతి రెడ్డి మరియు నాయకులను ఆయన అభినందించారు. రాబోయే రోజుల్లో కూకట్‌పల్లిలో కాషాయ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాలు విజయ భవాని, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి యంజల పద్మయ్య, ఓబీసీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి కోడిచెర్ల వినోద్, సీనియర్ నాయకులు తూము శైలేష్, ఐలయ్య, జీవన్, శేఖర్ గుప్తా, పిట్ల మనోహర్, ఈ.సాయి, డివిజన్ నాయకులు రాజేందర్ గౌడ్ (బబ్లు), మనోజ్, శ్రీనివాస్ చారి, కృష్ణ యాదవ్, చక్రవర్తి, వంశీ నేత మరియు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఉద్యోగాలు కోల్పోయిన ఆర్టీసీ కార్మికులను ఆదుకుంటాం

సీఎం ప్రజావాణి స్టేట్ ఇంచార్జ్ గద్వాల్ విజయలక్ష్మి



ముద్ర, హైదరాబాద్ : వివిధ కారణాలతో ఉద్యోగాలు కోల్పోయిన ఆర్టీసీ కార్మికులకు తిరిగి విధుల్లోకి తీసుకునే విషయంలో ఆర్టీసీ ఎండీ, సీఎం దృష్టికి తీసుకెళ్లి సమస్యకు పరిష్కారం చూపించేందుకు చర్యలు తీసుకుంటామని, ఆర్టీసీ కార్మికులకు ఆదుకుంటాం అని సీఎం ప్రజావాణి స్టేట్ ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ గద్వాల్ విజయలక్ష్మి హామీనిచ్చారు. వివిధ కారణాలతో ఉద్యోగాలు కోల్పోయిన ఆర్టీసీ కార్మికులు పెద్ద ఎత్తున శుక్రవారం జరిగిన సీఎం ప్రజావాణికి వచ్చి గద్వాల్ విజయలక్ష్మి దృష్టికి సమస్యలు వివరించారు. కొంత కాలం క్రితం 317 మంది ఆర్టీసీ కార్మికులకు తిరిగి ఉద్యోగాలు ఇప్పించామని, మిగతా 180 మందికి కూడా ఆదుకునేందుకు ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటామని విజయలక్ష్మి పేర్కొన్నారు. మహాత్మా జ్యోతిబా ఫూలే ప్రజా భవన్ లో శుక్రవారం నిర్వహించిన 263వ సీఎం ప్రజావాణి కార్యక్రమంలో 103 దరఖాస్తులు అందాయి. సీఎం ప్రజావాణి స్టేట్ ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్ పర్సన్ గద్వాల్ విజయలక్ష్మి దరఖాస్తులు స్వీకరించి ఎండార్స్ మెంట్స్ చేసి సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. రెవెన్యూ శాఖకు 27, బీసీ సంక్షేమ శాఖకు 18, మున్సిపల్ శాఖకు 14, ఇతర శాఖలకు 44 దరఖాస్తులు అందాయి. ఈ ప్రజావాణి కార్యక్రమంలో స్టేట్ నోడల్ అధికారి కే. విద్యాసాగర్, డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఏ.సీ.పీ. ఉమేందర్, ఎన్.ఆర్.ఐ. సలహా మండలి వైస్ చైర్మన్ మంద భీం రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

నేహాబోరాకు ఢిల్లీ హైకోర్టు షాక్..

పీస్ బాండ్‌కు వ్యతిరేకంగా దాఖలు చేసిన పిటిషన్ కొట్టివేత



ముద్ర, న్యూఢిల్లీ: ఏఐఎస్ఏ (ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్) ప్రెసిడెంట్ నేహాబోరాకు ఢిల్లీ హై కోర్టు షాకిచ్చింది. రూ.10,000 విలువైన పీస్ బాండ్ సమర్పించాలంటూ కింది కోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాలు చేస్తూ నేహా బోరా దాఖలు చేసిన పిటిషన్‌ను ఢిల్లీ హై కోర్టు శుక్రవారం కొట్టివేసింది. సీఈసీకి వ్యతిరేకంగా సీజేపీ చేపట్టిన ఆందోళనల్లో నేహాబోరా పాల్గొన్నారు. అనుమతి లేకుండా ఆందోళన సందర్భంగా జాతీయ జెండాను ప్రదర్శించారు. ఈ సందర్భంగా అనుమతి లేకుండా జంతర్ మంతర్ వైపు దూసుకెళ్లడం, శాంతి భద్రతలకు భంగం కలిగించడం వంటి నేరాలపై గత వారం ఆమెను ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. మరుసటి రోజు కోర్టు బెయిల్ మంజూరు చేయడంతో ఆమె జైలు నుంచి నేహా బోరా విడుదలైంది. ఈ సందర్భంగా స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ కీలక ఆదేశాలు జారీ చేశారు. స్థానిక మెజిస్ట్రేట్ ముందు హాజరై, రూ.10,000 విలువైన పీస్ బాండ్‌పై సంతకం చేయాలని ఆదేశించారు. అయితే, తాను ఏ శాంతి ఒప్పందంపై సంతకం చేయాల్సిన అవసరం లేదని, తనకు నిరసన తెలిపే హక్కు ఉందని నేహా బోరా వ్యాఖ్యానించింది. పీస్ బాండ్‌పై సంతకం చేయాలంటూ ఎస్ఈఎం ఇచ్చిన ఆదేశాలను సవాలు చేస్తూ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై ఢిల్లీ పోలీసులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిపై శుక్రవారం విచారణ జరిగింది. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు నేహా బోరా పిటిషన్‌ను కొట్టివేసింది. అయితే, కోర్టు ఆదేశాలకు సంబంధించిన తుది కాపీ వెలువడాల్సి ఉంది. కోర్టు వ్యాఖ్యలకు అనుగుణంగా నేహా బోరా ఉన్నత స్థాయి కోర్టును ఆశ్రయించే అవకాశం ఉంది.

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
శుక్రవారం 23.10.2026
www.mudranews.in | @mudranews

జొన్నరొట్టెతో శరీరానికి శక్తి.. ఎముకలకు బలం!

జొన్నల్లో మెగ్నీషియం, భాస్వరం, ఐరన్ వంటి పోషకాలు ఉంటాయి. ఇవి శరీరానికి అవసరమైన పోషణ అందించడంతో పాటు ఎముకల ఆరోగ్యానికి తోడ్పడతాయి.



హుస్నాబాద్‌లో 'స్టీల్ బ్యాంక్' ఏర్పాటు చొరవను

అభినందించిన కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్

సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను తగ్గించేందుకు హుస్నాబాద్‌లో చేపట్టిన కార్యక్రమంపై మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కేంద్ర మంత్రి లేఖ



ముద్ర, హుస్నాబాద్ : హుస్నాబాద్ నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంతాల్లో జరిగే శుభకార్యాలు, ఇతర సామూహిక కార్యక్రమాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని తగ్గించేందుకు 'స్టీల్ బ్యాంక్' ఏర్పాటు చేయాలనే రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి, హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ చొరవను కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ ప్రస్తావించారు. ఈ మేరకు కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్ లేఖ రాశారు. గ్రామాల్లో జరిగే శుభకార్యాలు, ఇతర వేడుకల్లో వినియోగించుకునేందుకు స్టెయిన్ లెస్ స్టీల్ పాత్రల పూర్తి సెట్లతో 'స్టీల్ బ్యాంక్' ఏర్పాటు చేయాలనే ఆలోచన ప్లాస్టిక్ వినియోగాన్ని, ప్లాస్టిక్ వ్యర్థాలను క్షేత్రస్థాయిలో తగ్గించేందుకు దోహదపడుతుందని లేఖలో పేర్కొన్నారు.ప్లాస్టిక్ కాలుష్యాన్ని నియంత్రించేందుకు కేంద్ర ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోందని కేంద్ర మంత్రి వివరించారు. అధిక కాలుష్యానికి కారణమయ్యే, తక్కువ ఉపయోగం కలిగిన గుర్తించిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులపై నిషేధం, ప్లాస్టిక్ ప్యాకేజింగ్ పై ఉత్పత్తిదారుల విస్తరించిన బాధ్యత అమలు, వస్తువులను తిరిగి వినియోగించడం, పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించడం వంటి చర్యలు ఇందులో భాగమని తెలిపారు.

ప్లాస్టిక్ కు పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించేందుకు కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ తయారు చేసిన 'సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులకు ప్రత్యామ్నాయాల తయారీదారులు, విక్రేతల సంకలనం' ను 2025 ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ఈ సంకలనం కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి వెబ్ సైట్ లో అందుబాటులో ఉందని తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక సంస్థలతో పాటు సమాజంలోని అన్ని వర్గాలు సమన్వయంతో కృషి చేస్తే ఒక్కసారి వినియోగించే ప్లాస్టిక్ వల్ల కలిగే కాలుష్యాన్ని సమర్థవంతంగా, స్థిరమైన పద్ధతుల్లో నియంత్రించవచ్చని కేంద్ర మంత్రి తన లేఖలో అభిప్రాయపడ్డారు. గ్రామీణ స్థాయిలో పర్యావరణ పరిరక్షణకు 'స్టీల్ బ్యాంక్' ఒక ఉపయోగకరమైన ఆలోచనగా నిలుస్తుంది. శుభకార్యాల్లో స్టీల్ పాత్రలను తిరిగి వినియోగించడం ద్వారా ప్లాస్టిక్ వ్యర్థాలను తగ్గించాలనే లక్ష్యంతో మంత్రి పొన్నం ప్రభాకర్ గారు చేపట్టిన ఈ చొరవ పర్యావరణహిత జీవన విధానాల ప్రోత్సాహానికి దోహదపడనుంది.

మానేరులో స్నానానికి దిగి పంచాయతీ కార్యదర్శి మృతి



ముద్ర, ముత్తారం: సరదాగా కుటుంబ సభ్యులతో కలిసి మానేరు నదిలో స్నానానికి వెళ్లిన ఓ పంచాయతీ కార్యదర్శి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందాడు. ఈ ఘటన పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు గ్రామం వద్ద శుక్రవారం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఆయన భార్య, మరదలు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. కుటుంబ సభ్యులు నదిలోకి దిగే సమయంలో చిన్నారిని ఒడ్డునే ఉంచడంతో ఆ పాప సురక్షితంగా బయటపడింది.

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన శనిగరపు జైపాల్ (32), కుటుంబ సభ్యులతో కలిసి జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్లలోని అత్తగారింటికి దసరా పండుగకు వెళ్లారు. అనంతరం శుక్రవారం తిరుగు ప్రయాణమయ్యారు. ఈ క్రమంలో ఓడేడు వద్ద మానేరు నది కనిపించడంతో భార్య, మరదలితో కలిసి స్నానం చేసేందుకు నదిలోకి దిగారు. స్నానం చేస్తుండగా అనుకోకుండా లోతైన నీటి గుంతలో చిక్కుకుని ముగ్గురూ మునిగిపోయే పరిస్థితి ఏర్పడింది. వారు నీటిలో మునిగిపోతుండటాన్ని గమనించిన స్థానిక రైతు ఓగులవేన ఈశ్వరయ్య వెంటనే స్పందించారు. ప్రాణాలకు తెగించి వారిని రక్షించేందుకు ప్రయత్నించారు. అయితే అప్పటికే జైపాల్ నీటిలో మునిగి మృతి చెందాడు. ఆయన భార్య, మరదలిని బయటకు తీసి హుటాహుటిన గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారిద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.కుటుంబ సభ్యులు నదిలో స్నానం చేసేందుకు దిగే సమయంలో తమ చిన్న పాపను ఒడ్డునే ఉంచారు. దీంతో ప్రమాదం నుంచి ఆ చిన్నారి సురక్షితంగా బయటపడింది. జైపాల్ ప్రస్తుతం పెద్దపల్లి జిల్లా మంథని మండలం సూరయ్యపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు. సమాచారం అందుకున్న ముత్తారం ఎస్సై రవికుమార్ ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

జియో ఐపీవోకు కోటి దరఖాస్తులు.. ప్రపంచ రికార్డు!

ముద్ర, ముంబై :గ్లోబల్ క్యాపిటల్ మార్కెట్ చరిత్రలోనే జియో ప్లాట్ ఫామ్స్ మెగా ఐపీవో సరికొత్త సంచలనం సృష్టించింది. పబ్లిక్ ఇష్యూ ముగింపు రోజైన శుక్రవారం ఏకంగా కోటి అప్లికేషన్లను దక్కించుకుని, ప్రపంచంలోనే ఈ స్థాయిలో దరఖాస్తులను అందుకున్న మొట్టమొదటి కంపెనీగా అరుదైన ప్రపంచ రికార్డును నెలకొల్పింది. గతంలో వారీ ఎనర్జీస్ పేరిట నమోదైన 97 లక్షల దరఖాస్తుల రికార్డుతో పాటు బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్, భారత్ కోకింగ్ కోల్ సాధించిన 90 లక్షల దరఖాస్తుల మార్కును ఇది అధిగమించింది. మొత్తం 19.75 కోట్ల షేర్లను విక్రయానికి ఉంచగా, శుక్రవారం మధ్యాహ్నం నాటికే 135.32 కోట్ల షేర్లకు బిడ్లు దాఖలయ్యాయి. ఇందులో క్వాలిఫైడ్ ఇన్ స్టిట్యూషనల్ బయ్యర్స్ కోటా 14.46 రెట్లు, నాన్-ఇన్ స్టిట్యూషనల్ ఇన్వెస్టర్స్ కోటా 9.45 రెట్లు, రిటైల్ కోటా 2.02 రెట్లు సబ్ స్క్రైబ్ అయి సరికొత్త రికార్డులను నెలకొల్పాయి.మొత్తం రూ. 30,213 కోట్ల భారీ పరిమాణంతో వచ్చిన ఈ ఐపీవోలో యాంకర్ ఇన్వెస్టర్ల ద్వారా జియో ఇప్పటికే రూ. 8,110 కోట్లను విజయవంతంగా సమీకరించింది. శుక్రవారం రాత్రి 7 గంటల వరకు బిడ్డింగ్ సమయం ఉండటంతో దరఖాస్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు తెలిపాయి.

క్యూర్ పరిధిలో లక్ష ఇళ్ల నిర్మాణమే లక్ష్యం.. మూడు విడతల్లో నిర్మాణాలు

టవర్స్ నిర్మాణానికి యుద్ధప్రాతిపదికన స్థలాలను గుర్తించాలి
ఈ నెలాఖరులోగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో ప్రక్రియ పూర్తి
సాంకేతిక పరిజ్ఞానంతో ఆన్‌లైన్ డ్రా
లబ్ధిదారులు ఎప్పటైనా యూట్యూబ్‌లో వివరాలు చూసుకునే అవకాశం
ఇందిరమ్మ టవర్స్ పై మూడు జిల్లాల కలెక్టర్లతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమీక్ష



ముద్ర, హైదరాబాద్: పేదల ఉపాధికి ఎలాంటి ఆటంకం కలగకుండా, వారు ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతాలకు సమీపంలోనే ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఒకవైపు ప్రభుత్వ భూములను పరిరక్షిస్తూనే, మరోవైపు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి అవసరమైన భూములను యుద్ధప్రాతిపదికన గుర్తించాలని అధికారులను ఆదేశించారు.

క్యూర్ పరిధిలోని నియోజకవర్గాల వారీగా మొదటి విడత నిర్మాణాలకు అవసరమైన స్థలాల గుర్తింపును పూర్తి చేయడంతో పాటు, రెండో, మూడో విడతల్లో చేపట్టనున్న నిర్మాణాలకు కూడా ముందుగానే భూములను సిద్ధం చేయాలని కలెక్టర్లకు సూచించారు.

శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలోని తన ఛాంబర్‌లో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాల కలెక్టర్లు, ఆర్డీవోలు, హౌసింగ్ శాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం, రెండో, మూడో విడతలకు అవసరమైన భూముల గుర్తింపు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, హౌసింగ్ శాఖ కార్యదర్శి వి.పి. గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యం

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా క్యూర్ పరిధిలో నివసిస్తున్న పేదల జీవనోపాధికి ఇబ్బందులు కలగకుండా, వారు ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతాలకు సమీపంలోనే ఇళ్లు నిర్మించి అందించాలన్న సంకల్పంతో ప్రభుత్వం ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. నియోజకవర్గాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.

ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతోందని, పేదవాడికి సొంత ఇంటిని అందించడం కంటే తమ ప్రభుత్వానికి మరే అంశమూ ఎక్కువ ప్రాధాన్యం కాదని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు పూర్తి బాధ్యతతో, సమన్వయంతో పనిచేయాలని సూచించారు. భూముల గుర్తింపు నుంచి నిర్మాణాల ప్రారంభం వరకు ప్రతి దశలోనూ నిర్దిష్ట కార్యాచరణతో ముందుకు సాగాలని, స్థలాల ఎంపికలో ప్రభుత్వ భూముల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.

క్యూర్ పరిధిలో లక్ష ఇళ్ల నిర్మాణమే లక్ష్యం

క్యూర్ పరిధిలో మొత్తం లక్ష ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి తెలిపారు. మొదటి విడతలో ప్రతి నియోజకవర్గంలో సుమారు 500 ఇళ్ల చొప్పున నిర్మాణాలు చేపడుతున్నామని వెల్లడించారు. మొదటి విడతకు సంబంధించి రెండు, మూడు నియోజకవర్గాలకు అవసరమైన స్థలాల గుర్తింపును వేగవంతం చేయాలని, మిగిలిన నియోజకవర్గాల్లో రెండో, మూడో విడతల నిర్మాణాలకు అవసరమైన భూములను కూడా ముందుగానే గుర్తించి సిద్ధంగా ఉంచాలని కలెక్టర్లను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణానికి సంబంధించి భూముల లభ్యత, స్థలాల అనుకూలత, ఇతర అవసరమైన అంశాలపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. మొదటి విడతతో పాటు తదుపరి విడతల నిర్మాణాలకు కూడా ముందస్తు ప్రణాళికతో పనిచేయడం ద్వారా కార్యక్రమాన్ని సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల ఎంపికలో పారదర్శకతకు పెద్దపీట

హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాల్లో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అర్హులైన లబ్ధిదారులకు న్యాయం జరిగేలా ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని స్పష్టం చేశారు.

హౌసింగ్ కార్పొరేషన్ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి లబ్ధిదారుల ఎంపిక కోసం డ్రా నిర్వహించాలని సూచించారు. హైదరాబాద్‌తో పాటు రంగారెడ్డి, మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాల్లోనూ ఇదే విధానాన్ని అనుసరించాలని ఆదేశించారు. లబ్ధిదారుల వివరాలన్నింటినీ సాఫ్ట్‌వేర్‌లో నమోదు చేసి, ఆన్‌లైన్ విధానంలో డ్రా నిర్వహించడం ద్వారా ఎంపిక ప్రక్రియలో పారదర్శకతను మరింత పెంచవచ్చని పేర్కొన్నారు.

డ్రా ప్రక్రియను ప్రత్యక్ష ప్రసారం చేసేలా ఏర్పాట్లు చేయాలని, ప్రత్యక్షంగా వీక్షించలేని వారు కూడా డ్రాకు సంబంధించిన వివరాలను యూట్యూబ్‌లో లబ్ధిదారులు తమ వివరాలు ఎంపిక జాబితాలో ఉన్నాయో లేదో ఎప్పుడైనా పరిశీలించుకునే అవకాశం ఉంటుందని వివరించారు.

ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా ర్యాలీ.. దిల్లీలో ఉద్రిక్తత



ముద్ర, న్యూఢిల్లీ : ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కు వ్యతిరేకంగా కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయానికి చేపట్టిన నిరసన ర్యాలీ ఉద్రిక్తంగా మారింది. దిల్లీ కో-ఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో నిరసనకారులు ఈసీఐ కార్యాలయం వైపు దూసుకెళ్లారు. జాతీయ జెండాలు, బ్యానర్లు చేతబట్టి.. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసులు వారిని నిలువరించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఘర్షణ వాతావరణం నెలకొంది. నిరసనకారులను పోలీసులు అడ్డుకోవడంతో... వారంతా రోడ్డుపైనే బైఠాయించారు. ఎస్ఐఆర్‌ను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువకులు, రైతులతో పాటు సీపీఎం సీనియర్ నేత బృందా కారాట్, ఆల్ ఇండియా డెమొక్రాటిక్ విమెన్స్ అసోసియేషన్, ఆల్ ఇండియా డెమొక్రాటిక్ స్టూడెంట్స్ ఆర్గనైజే షన్ సభ్యులు ఈ నిరసనల్లో పాల్గొన్నారు. వీరితోపాటు దిల్లీ, హరియాణా, ఉత్తర్‌ప్రదేశ్ నుంచి పెద్ద సంఖ్యలో నిరసనకారులు ఆం దోళనల్లో పాల్గొని తమ మద్దతు తెలియజే శారు.

ఖేలో ఇండియా గేమ్స్ నిర్వహణకు పకడ్బందీ కార్యాచరణ

గ్రామీణ స్థాయి నుంచే ప్రతిభావంతులైన క్రీడాకారుల గుర్తింపు – మంత్రి వాకిటి శ్రీహరి
డిసెంబర్ 11 నుంచి 22 వరకు తెలంగాణలో ఖేలో ఇండియా పోటీలు.. ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం
27 క్రీడాంశాల్లో ప్రతిభావంతుల ఎంపిక.. క్రీడాకారులకు మెరుగైన శిక్షణ, పోషకాహారం అందించడంపై ప్రత్యేక దృష్టి



ముద్ర, హైదరాబాద్: తెలంగాణలో డిసెంబర్ 11 నుంచి 22 వరకు నిర్వహించనున్న ఖేలో ఇండియా గేమ్స్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీ కార్యాచరణతో ముందుకు సాగుతోందని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పారిశ్రామి కాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు & క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. ఖేలో ఇండియా పోటీల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు, క్రీడాకారుల ఎంపిక, స్టేడియాల సిద్ధత, శిక్షణ తదితర అంశాలపై శుక్రవారం సచివాలయంలో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణలో ఖేలో ఇండియా గేమ్స్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. దేశవ్యాప్తంగా వచ్చే క్రీడాకారులు, కోచ్‌లు, ప్రతినిధులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

గ్రామీణ స్థాయి నుంచే క్రీడా ప్రతిభకు ప్రోత్సాహం : మంత్రి వాకిటి శ్రీహరి

రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి, జాతీయ స్థాయిలో రాణించేలా క్రీడాకారులను తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. 27 రకాల క్రీడాంశాల్లో 1:4, 1:2, 1:1 నిష్పత్తుల ఆధారంగా క్రీడాకారులను దశలవారీగా గుర్తించి, అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిని ఖేలో ఇండియా పోటీలకు సిద్ధం చేయాలని సూచించారు. క్రీడాకారుల ఎంపికలో పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతిభ ఆధారంగానే అవకాశాలు కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. కేవలం పోటీల నిర్వహణకే పరిమితం కాకుండా, తెలంగాణ క్రీడాకారులు జాతీయ స్థాయిలో పతకాలు సాధించేలా దీర్ఘకాలిక ప్రణాళికతో ముందుకు సాగాలని తెలిపారు.

స్టేడియాల సిద్ధత.. క్రీడాకారులకు పోషకాహారం

ఖేలో ఇండియా పోటీలు నిర్వహించే క్రీడా వేదికలు, స్టేడియాలను గుర్తించి, వాటిలో అవసరమైన మౌలిక సదుపాయాలు, క్రీడా పరికరాలు, ఇతర ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. పోటీల నిర్వహణకు సంబంధించి ప్రతి అంశంపై ప్రత్యేక దృష్టి సారించి, అధికారులకు బాధ్యతలు అప్పగించాలని సూచించారు. క్రీడాకారులకు అవసరమైన శిక్షణ, వైద్య సహాయం, వసతి, రవాణా వంటి సదుపాయాల కల్పనపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.

దేశానికే ఆదర్శంగా ఖేలో ఇండియా నిర్వహణ

తెలంగాణలో నిర్వహించనున్న ఖేలో ఇండియా గేమ్స్ దేశానికే దిక్సూచిగా నిలిచేలా ఏర్పాట్లు ఉండాలని మంత్రి వాకిటి శ్రీహరి ఆకాంక్షించారు. క్రీడాకారులకు అత్యుత్తమ వసతులు కల్పిస్తూ, పోటీల నిర్వహణలో ఎక్కడా లోపాలు లేకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని చెప్పారు. ఈ పోటీలు తెలంగాణ క్రీడా రంగానికి కొత్త దిశానిర్దేశం చేయడంతోపాటు రాష్ట్ర యువతలో క్రీడల పట్ల ఆసక్తిని మరింత పెంచేలా ఉండాలని పేర్కొన్నారు. సమీక్షా సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారు, తెలంగాణ అసోసియేషన్ అధ్యక్షుడు ఏపీ జితేందర్ రెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సోని బాలాదేవి, తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి మల్లారెడ్డి, ప్రవీణ్ కుమార్ మల్లారెడ్డి, డిప్యూటీ డైరెక్టర్లు రవీందర్, రవితేజ, అశోక్, శ్రీనివాస్, ఇంజినీర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ సిద్దిపేట జిల్లా అధికార ప్రతినిధిగా పొన్నం శ్రీనివాస్ నియామకం

*** పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానన్న పొన్నం శ్రీనివాస్**



ముద్ర, చిగురుమామిడి: భారతీయ జనతా పార్టీ సిద్దిపేట జిల్లా అధికార ప్రతినిధిగా చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన పొన్నం శ్రీనివాస్ నియమితులయ్యారు.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్,మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు ఆశీస్సులతో,తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ కు పొన్నం శ్రీనివాస్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ నియామకానికి సహకరించి,ప్రోత్సాహం అందించిన సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఖమ్మం వెంకన్న,కరీంనగర్ పార్లమెంట్ ఇన్‌చార్జ్ ప్రవీణ్ రావు,హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి,మాజీ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి,బీజేపీ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు దుర్శెట్టి సంపత్, బీజేపీ చిగురుమామిడి మండల అధ్యక్షులు పోలోజు సంతోష్‌లకు శ్రీనివాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా పొన్నం శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై పార్టీ ఉంచిన నమ్మకాన్ని బాధ్యతగా భావిస్తూ,జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ సూచనలు, మార్గదర్శకత్వంలో పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తానని,పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చేరవేస్తూ కార్యకర్తలకు అండగా ఉంటానని పేర్కొన్నారు.పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు,ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.హుస్నాబాద్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేసి,రాబోయే రోజుల్లో కాషాయ జెండా ఎగురవేయడమే తన లక్ష్యమని పొన్నం శ్రీనివాస్ స్పష్టం చేశారు.తనకు అప్పగించిన బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తూ,పార్టీ అభివృద్ధికి, ప్రజాసేవకు తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని వెల్లడించారు.శ్రీనివాస్ నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
శనివారం 24.10.2026
www.mudranews.in | @mudranews

జొన్న రొట్టెలతో గుండె ఆరోగ్యానికి మేలు



జొన్నల్లో ఉండే పీచు పదార్థం, మెగ్నీషియం వంటి పోషకాలు గుండె ఆరోగ్యానికి సహాయపడతాయి. సమతుల ఆహారంలో భాగంగా తీసుకుంటే కొలెస్ట్రాల్ నియంత్రణకు తోడ్పడవచ్చు.

వినువీధుల గజవాహనంపై దేవదేవుడు



ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన స్వర్ణగిరిలో శుక్రవారం పవిత్రోత్సవాలకు అంకురార్పణగావించారు. ముందుగా ఉదయం వేదం, దివ్య ప్రబంధ పారాయణం ప్రారంభించారు. అనంతరం స్వామి వారిని గజవాహన సేవ నిర్వహించారు. సాయంత్రం ఆలయంలోని లక్ష్మి మంటపంలో యాగశాల ఏర్పరిచి పవిత్రోత్సవాలకు అంకురారోపణ గావించారు. విశ్వక్సేనారాధన పుణ్యాహవచనం వైదిక క్రతువులను శాస్త్రోక్తంగా నిర్వహించి , మృతసంగ్రహణం లో భాగంగా పుట్ట మన్ను సేకరించారు. అనంతరం ద్వార తోరణ పూజ సోమా కుంభ స్థాపన చేశారు.శ్రీ వారికీ రక్షాబంధనం చేసి హనుమంత వాహనం మీద ఊరేగించారు. కార్యక్ర మాలలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. - ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కేంద్రం ప్రారంభం



ముద్ర ప్రతినిధి, ఖమ్మం, అక్టోబరు 23 : జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కేంద్రాన్ని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనా రాయణ గౌడ్ ప్రారంభించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి సర్దార్ సర్దార్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిం చడమే లక్ష్యంగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022 కంటే ముందు డిగ్రీ పూర్తి చేసిన వారంతా ఓటరుగా నమోదు చేసుకోవడానికి అర్హులని పేర్కొన్నారు. డిగ్రీ సర్టిఫికెట్, ఆధార్, ఓటర్ ఐడీ, ఫొటోలతో సంజీవరెడ్డి భవన్ లో ప్రతిరోజూ ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు పేర్లు నమోదు చేసుకోవచ్చని వివరించారు. గ్రామాలు, కళాశాలల్లో పర్యటించి అర్హులైన పట్టభద్రులందరినీ ఓటర్లుగా నమోదు చేయించాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి కేలారు అనిల్ కుమార్, రంగా జనార్ధన్, కోసూరి శ్రీనివాస్, వేల్పుల మురళి, మద్దినేని రమేష్, దామా స్వరూప, ఆసిఫ్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కేసులను నిరసిస్తూ ఎస్పీకి సర్పంచుల ఫోరం వినతి



ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :భువనగిరి మండలంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై స్థానిక ఎమ్మెల్యే అండదండలతో అక్రమ కేసులు బనాయిస్తు న్నారంటూ భువనగిరి మండల సర్పంచుల ఫోరం తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. ఈ మేరకు జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్పీ) కి శుక్రవారం మండల సర్పంచుల ఫోరం ప్రతినిధులు ప్రత్యక్షంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సర్పంచుల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కా రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో బిఆర్ఎస్ కార్యకర్తలపై భౌతిక దాడులు జరుగుతున్నప్పటికీ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా బాధితులపైనే తిరిగి ఒత్తిడి తెచ్చి అక్రమ కేసులు నమోదు చేయడం దారు ణమన్నారు.కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు గ్రామాల్లో ఫ్లెక్సీలు చించివేసినా, శిలాఫలకాలపై పేర్లు, రంగులను తొలగించినా పోలీసు యంత్రాంగం వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. బొల్లేపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు దాడులకు పాల్పడినప్పటికి వారిపై కేసులు పెట్టకుండా, అన్యాయంగా బిఆర్ఎస్ నాయకులపై ఎస్సీ, ఎస్టీ, ఇతర అక్రమ కేసులు బనాయిస్తు న్నారని మండిపడ్డారు. రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను కాలరాస్తూ ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకోబడిన సర్పంచుల మాటలకు కూడా విలువ ఇవ్వకుండా ఏకపక్షంగా వ్యవహరించడం శోచనీయమన్నారు.పోలీస్ యంత్రాంగం నిష్పాక్షికంగా విచారణ జరిపి, రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిజమైన దోషులను శిక్షించాలని, అమాయకులపై మోపిన అక్రమ కేసులను తక్షణమే ఎత్తివేసి మండలంలో శాంతిభద్రతలను కాపాడాలన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తుక్కాపురం సర్పంచ్ జనగాం పాండు, బిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఓం ప్రకాష్ గౌడ్, మాజీ ఎంపీపీలు అతికం లక్ష్మీనారాయణ గౌడ్, కేశపట్నం రమేష్, మాజీ సింగిల్ విండో చైర్మన్ బల్దూరి మధుసూదన్ రెడ్డి, సర్పంచులు పడాల వెంకటేశ్వర్లు, కటిక జంగయ్య యాదవ్, కంకల లలిత కిష్టయ్య, నాగేల్లి గిరిజ రమేష్ గౌడ్, నాయకులు అబ్బగాని వెంకట్ గౌడ్, ర్యాకల శ్రీనువాస్, కొండూరి సత్యనారాయణ గౌడ్, మట్ట ధనుంజయ గౌడ్, మల్లయ్య, అంకర్ర మురళి, సుధాకర్ నాయక్, ముల్లె నాగేంద్ర బాబు, గోపి నాయక్, బుగ్గ అమేష్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అమెరికాలో గుండెపోటుతో ఖమ్మం యువతి మృతి



ముద్ర ప్రతినిధి, ఖమ్మం, అక్టోబరు 23 : అమెరికాలో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. ఖమ్మం నగరానికి చెందిన వర్తక సంఘ దిగుమతుల శాఖ అధ్యక్షులు, కమ్మమహాజన సంఘ కార్యవర్గ సభ్యులు నల్లమల్ల ఆనంద్ కుమార్తె అక్షిత గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందారు. అమెరికాలోని న్యూ జెర్సీలో నివాస ముంటున్న అక్షిత, తన నివాసంలో వాకింగ్ చేస్తుండగా ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. వెంటనే ఆమెను ఆసుపత్రికి తర లించినప్పటికీ, అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు ధృవీక రించారు.యువతి అక్షిత అమెరికాలో ఎంఎస్ పూర్తి చేసి, ప్రస్తుతం ఉద్యోగం కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఇంతలోనే ఈ దారుణం జరగడంతో కుటుంబ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఉజ్వల భవిష్యత్తు ఉండాల్సిన యువతి విదేశాల్లో ఇలా అకస్మాత్తుగా ప్రాణాలు కోల్పోవడంతో స్థానికంగా తీవ్ర విషాద ఛాయలు అలుము కున్నాయి.కుటుంబ సభ్యులకు పలువురు ప్రముఖులు, నాయకులు తమ ప్రగాఢ సానుభూతిని, సంతాపం తెలిపారు. అక్షిత పార్థివదేహాన్ని అమెరికా నుండి ఖమ్మంకు రప్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. తుమ్మల దిగ్భ్రాంతినల్లమల్ల ఆనంద్ కుమార్తె అక్షిత అమెరికాలో గుండెపోటుతో మృతి చెందడం పట్ల వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగే శ్వరరావు, కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆనంద్ కు ఫోన్ చేసి ప్రగాఢ సానుభూతి తెలిపి, కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదిం చాలని భగవంతుడిని ప్రార్థించారు.

ఎన్ హెచ్ఎం ఉద్యోగులందరినీ రెగ్యులరైజేషన్ చేయాలి

ఎన్ హెచ్ ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా



ముద్ర ప్రతినిధి యాదాద్రి భువనగిరి : నేషనల్ హెల్త్ మిషన్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు సుమారు 20 సంవత్సరాల నుండి ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న వారికి ఉద్యోగ భద్రత, సమాన పనికి సమాన వేతనం, మహిళ ఉద్యోగులకు వేతనంతో కూడిన 180 రోజుల సెలవులు మంజూరు చేయాలని జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట జిల్లా స్థాయి సమావేశం యాదాద్రి జిల్లా ఏఐటీయుసి ప్రధాన కార్యదర్శి ఎం.డి ఇమ్రాన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... కనీస వేతన చట్టం ప్రకారం జీతాలు అమలు చేయకుండా అతి తక్కువ జీతాలతో విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. డ్యూటీ చార్ట్ ప్రకారం విధులు చేయించకుండా అనేక రకాల క్రింది స్థాయి పనులను వారిపై రుద్దుతూ పని భారాన్ని పెంచటం అన్యాయమని ఆయన తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. నూతన కమిటీని ఎన్నుకోగా జిల్లా గౌరవ అధ్యక్షులుగా ఎం.డి ఇమ్రాన్, జిల్లా అధ్యక్షులుగా డాక్టర్ షాహిద్ అలీ ,వర్కింగ్ ప్రెసిడెంట్ బానోత్ నెహ్రూ నాయక్,ఉపాధ్యక్షులు డాక్టర్ మురళీమోహన్, డాక్టర్ హరీష్, డాక్టర్ గిరిజా ,ప్రధాన కార్యదర్శి అనూష ,జాయింట్ సెక్రెటరీ డాక్టర్ కోటే శ్వరరావు, డాక్టర్ మాల్యాంక కోశాధికారి శ్రీదేవి, మధు ,కార్యవర్గ సభ్యులుగా జోష్ణ, అన్నపూర్ణ, రమా, చైతన్య లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి సామల శోభన్ బాబు, ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు ఏరుపుల నరసింహ పాల్గొన్నారు.

దళితుల స్మశానవాటికను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :భువ నగిరి మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన దళితుల స్మశాన వాటికను బీసీ కులానికి చెందిన యాదవులు, గౌడ్స్ అక్రమంగా కబ్జా చేశారని వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, రెవిన్యూ డివిజన్ అధికారికి, జిల్లా పోలీస్ అధికారి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుంచి దళితులు స్మశాన వాటిక వాడుకొని సాంప్రదాయ కార్యక్రమాలు గోరీలు, దింపుడు గల్లం, గాజులు మెట్టెలు తీయడం, స్నానాలు ఏర్పాట్లు చేసుకోవడం జరిగిందన్నారు. ఈ మధ్యనే రియల్ ఎస్టేట్ వ్యాపారులు బీసీ కులానికి చెందిన యాదవులు, గౌడ్స్ కులస్తులు స్మశాన వాటికను కబ్జా చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులిగిల్ల బాలయ్య, కొండమడుగు రాములు, కొండమడుగు భాను కుమార్, పల్లెర్ల మల్లేష్, గంధముల బాలరాజ్, వంటల గోపమ్మ, కొండమడుగు లక్ష్మి , కొండమడుగు చంద్రమ్మ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్లను గ్రామసభలలో పంపిణీ చేయాలి



ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి : ఇందిరమ్మ ఇండ్లను గ్రామసభలలో లబ్ధిదా రులకు అందజేయాలని బి ఆర్ ఎస్ సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు జక్కా రాఘవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం సర్పంచ్ లకు ప్రమేయం లేకుండా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేయకూడదని కలెక్టరేట్ ఏఓకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అమలు చేసే సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందడం లేదని ఇందిరమ్మ కమిటీల ద్వారా ఎంపిక చేసిన ఇంద్రమ్మ లబ్ధిదారులను రద్దుచేసి గ్రామ సభల ద్వారా ఎంపిక చేసిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేయాలన్నారు. బిఆర్ఎస్ సర్పంచ్ లకు ప్రాధాన్యత ఇవ్వకుండా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అవ మానిస్తున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యే అండదండలతో గ్రామాలలో ఉన్న కాంగ్రెస్ లీడర్లు బిఆర్ఎస్ కార్యకర్తలు లీడర్లపై అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు. టిఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగాం పాండు, సర్పంచులు గిరిజ, ర్యాకల సంతోష శ్రీనివాస్, నాయకులు అతికం లక్ష్మీనా రాయణ, నీల ఓం ప్రకాష్, బల్దూరి మధుసూదన్ రెడ్డి, కేశవపట్నం రమేష్, అబ్బ గాని వెంకట్ గౌడ్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలి



జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి : విద్యార్థుల్లో ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యా పరిజ్ఞానం పెంపునకు ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. శనివారం ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ కార్యక్రమం అమలుపై జిల్లా కలెక్టర్ జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తుకు పునాది అయిన ప్రాథమిక అభ్యసన సామర్థ్యాలను పెంపొందించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని అన్నారు. ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ, ప్రతి విద్యార్థి చదవడం, రాయడం, ప్రాథమిక గణిత నైపుణ్యాలను సాధించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకో వాలని సూచించారు.విద్యార్థుల అభ్యసన స్థాయిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, అవస రమైన విద్యా సహాయాన్ని అందించాలని, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేసే కార్యక్రమ లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ జానీ అఫ్గాన్, ఎఫ్ ఎల్ ఎన్ సెల్ సభ్యులు పాల్గొన్నారు.

బీజేపీ ఓబిసి మోర్చా అధ్యక్షుడిగా పెంటబోయిన నాగరాజు



ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి : భారతీయ జనతా పార్టీ ఓ బి సి మోర్చా భువనగిరి పట్టణ శాఖ అధ్యక్షులుగా పెంట బోయిన నాగరాజును నియమిస్తూ బిజెపి భువనగిరి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం ప్రకటిస్తూ నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా నూతన ఓబీసీ మోర్చా అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ నాపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు పార్టీ బలోపేతానికి కృషి చేస్తాననీ, నా నియమాకానికి సహకరించిన బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూర్ అశోక్ గౌడ్, బిజెపి పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరాం ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు రామచందర్, పాశం భాస్కర్, మాయ దశరథ, డి ఎల్ ఎన్ గౌడ్, సిరి శ్రీనివాస్, పట్నం కపిల్, కృష్ణ చారికి, ఉషా కిరణ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..

కార్మిక హక్కులను హరిస్తున్న మోడీ ప్రభుత్వం

ముద్ర ప్రతినిధి, ఖమ్మం, అక్టోబరు 23 : దశాబ్దాల పోరాటాలతో సాధించుకున్న కార్మిక హక్కులను కేంద్రంలోని మోడీ సర్కార్ హరించివేస్తూ, కార్పొరేట్ వర్గాలకు వత్తాసు పలుకు తోందని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ఆరోపించారు. గిరిప్రసాద్ భవన్ లో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రావి శివరామకృష్ణ అధ్యక్షతన జరిగిన జిల్లా సమితి సమావేశంలో ఆయన మాట్లాడారు.నాలుగు లేబర్ కోడ్స్ వల్ల కార్మికులు సమ్మె హక్కు సహా కీలక హక్కులు కోల్పోతున్నారని, హక్కుల పరిరక్షణకు పోరాటమే శరణ్యమని అన్నారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, ఏఐటియుసి జాతీయ సమితి సభ్యులు శింగు నర్సింహారావు, బిజి క్లెమెంట్, జిల్లా కార్యదర్శి తోట రామాంజనేయులు, జిల్లా నాయకులు గాదె లక్ష్మీనారాయణ, నిమ్మటూరి రామకృష్ణ, ఏనుగు గాంధీ, పగడాల మల్లేష్, సిహెచ్ సీతామహలక్ష్మి , పిల్లి రమేష్, పేరబోయిన మోహన్ రావు, పిట్టల మల్లయ్య, మల్లేష్, శ్రీను, బోడా వీరన్న పాల్గొన్నారు.

మహిళాభ్యుదయమే లక్ష్యంగా కార్యాచరణ

పశ్య పద్మ

డిసెంబర్‌లో మహిళా సమాఖ్య రాష్ట్ర మహాసభ



ముద్ర ప్రతినిధి, ఖమ్మం, అక్టోబరు 23 : మహిళాభ్యుదయమే లక్ష్యంగా కార్యాచరణ రూపొందించుకుని ముందుకు సాగాలని, చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం ఆపేది లేదని భారత జాతీయ మహిళా సమాఖ్య జాతీయ నాయకురాలు పశ్య పద్మ పిలుపు నిచ్చారు. వాసిరెడ్డి కళ్యాణ మండపంలో మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు బత్తినేని నీరజ అధ్యక్షతన జరిగిన సన్నాహక సమావేశంలో ఆమె మాట్లాడారు. మారిన సామాజిక పరిస్థితుల్లోనూ మహిళల పట్ల వివక్ష కొనసాగు తోందని ఆరోపించిన ఆమె, స్వాతంత్ర్య ఉద్యమం నుంచి నేటి వరకు మహిళల హక్కులు, ఉపాధి, సంక్షేమం కోసం సమాఖ్య పోరాడుతూనే ఉందన్నారు.కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ల బిల్లును ఆమోదించినప్పటికీ, అమలు చేసేందుకు కొర్రీలు పెడుతోందని విమర్శించారు. మహిళల పట్ల గౌరవం నటిస్తూనే వారిని వంటింటికి పరిమితం చేసే కుట్ర జరుగు తోందని, హిందూ ఛాందసవాదాన్ని తెరపైకి తెచ్చి ప్రతి పనికి మతాన్ని చొప్పిస్తూ మహిళలకు బంధనాలు ఏర్పాటు చేస్తున్నారని మండిపడ్డారు. ఇక రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలపై స్పందిస్తూ... ఉచిత బస్సు మినహా కళ్యాణలక్ష్మి , తులం బంగారం, మహిళల ఖాతాల్లో నెలవారీ రూ.2500 జమ వంటి హామీలను ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదని విమర్శించారు. సంక్షేమ పథకాల అమలు కోసం మహిళా సమాఖ్య నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.తె లంగాణ మహిళా సమాఖ్య రాష్ట్ర మహాసభలు చారిత్రక పోరాటాల పురిటిగడ్డ అయిన ఖమ్మం నగరంలో డిసెంబర్ 27, 28, 29 తేదీల్లో నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ సమావేశంలో మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఉన్నేల సృజన, నెదునూరి జ్యోతి, రాష్ట్ర నాయకురాలు పోటు కళావతి, సదా లక్ష్మి , జయలక్ష్మి , ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి లతాదేవి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మి కుమారి, సీపీఐ ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల కార్యదర్శులు దండి సురేష్, సాబీర్ పాషా, ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, నిర్మాణ బాధ్యులు దొండపాటి రమేష్‌తో పాటు పలువురు మహిళా ప్రజాప్రతినిధులు, నాయకురాళ్లు నల్లమోతు శైలజ, దండి శ్రీజ, మునిగడప లక్ష్మి , కాంగ్రెస్ నాయకురాలు గాదెల ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

బియ్యం దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు



ముద్ర ప్రతినిధి, ఖమ్మం, అక్టోబరు 23 : నగరంలోని పలు ప్రాంతాల్లో పౌరసరఫరాల శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ప్రకాష్ నగర్, చర్చి కాంపౌండ్, శ్రీనివాస్ నగర్ ప్రాంతాల్లోని బియ్యం వ్యాపార దుకాణాలను డిప్యూటీ తహశీల్దార్లతో కలిసి తనిఖీ చేసినట్లు జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్ తెలిపారు. ఈ తనిఖీల్లో భాగంగా సూర్యాపేట, కరీంనగర్ జిల్లాల నుండి కొనుగోలు చేసిన బియ్యానికి సంబంధించిన బిల్లులు, వే బిల్లులను అధికారులు పరిశీ లించారు. వినియోగదారుల సౌకర్యార్థం ప్రతి దుకాణం ప్రధాన ద్వారం వద్ద బియ్యం నిల్వలు, ధరల వివరాలను విధిగా ప్రదర్శించాలని వ్యాపారులను ఆదేశించారు. బియ్యాన్ని అధిక ధరలకు విక్రయించడం లేదా కృత్రిమ కొరత సృష్టించడం వంటి చర్యలకు పాల్పడితే నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
శనివారం 24.10.2026
www.mudranews.in | @mudranews

జొన్న రొట్టెలతో త్వరగా ఆకలి వేయదు



జొన్న రొట్టెల్లో పీచు పదార్థం అధికంగా ఉండటంతో కడుపు నిండిన భావన ఎక్కువసేపు ఉంటుంది. దీంతో తరచూ ఆకలి వేయడం తగ్గి, బరువు నియంత్రణకు తోడ్పడుతుంది.

ఆరుతడి పంటల వైపు దృష్టి సారించాలి

కలెక్టర్ ప్రతిమా సింగ్



ముద్ర ప్రతినిధి, మెదక్:జిల్లా రైతాంగం ఆరుతడి పంటల సాగు వైపు దృష్టి సారించాలని కలెక్టర్ ప్రతిమా సింగ్ సూచించారు.శుక్రవారం నర్సాపూర్ మండలం చిన్నచింతకుంట గ్రామంలో క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి, రైతులతో మాట్లాడారు. పంట పొలాలు ఎండి పోకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ఎల్ నీనోపై అప్రమత్తంగా ఉండాలని, జిల్లా రైతాంగం వచ్చే రబి సీజన్ కోసం ఆరుతడి పంటల వైపు దృష్టిసారించి, నీటి అవసరం ఎక్కువగా ఉన్న వరికి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు.ఎల్ నీనో ప్రభావం వల్ల ఎండుతున్న పంటలను కాపాడుకోవాలన్నారు. ప్రత్యామ్నాయ పంటలైన కుసుమ, ఆయిల్ ఫామ్ మొదలగు పంటలకు ప్రభుత్వం సబ్సిడీతోపాటు, అనేక పథకాల ద్వారా ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఆయిల్ ఫామ్ వేయడం ద్వారా అంతర పంటల తో అధిక ఆదాయం లభిస్తుందన్నారు. ఎల్ నీనో ప్రభావంపై అప్రమత్తత కోసం రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి దేవ్ కుమార్, ఉద్యాన వన శాఖ అధికారి ప్రతాప్ సింగ్, వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు చిన్న చింతకుంట సర్పంచ్సరిత మహేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.సమగ్ర కార్యాచరణ ప్రణాళిక ఎల్నినో ప్రభావం వల్ల కలిగే వాతావరణ మార్పులు, వర్షపాతం లోటు, నీటి ఎద్దడి వంటి పరిస్థితులను ఎదుర్కొనేందుకు జిల్లా స్థాయిలో సమన్వయంతో సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ప్రతిమా సింగ్ సూచించారు. జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ...జిల్లా స్థాయిలో నిర్వహించే కమిటీ సమావేశంలో ఎల్నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, నీటి వనరుల సంరక్షణ, వర్షపు నీటి నిల్వ, భూగర్భ జలాల పెంపు, ప్రజలకు అవగాహన కల్పించడం వంటి అంశాలపై సమగ్ర ప్రణికలు తయారు చేయాలన్నారు.జిల్లాలోని గ్రామాలు, మండలాలు, మున్సిపాలిటీల వారీగా స్థానిక పరిస్థితులను అంచనా వేసి, అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాలన్నారు. వివిధ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, ప్రణాళిక అమలును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి.గ్రామస్థాయి నుంచి విద్యాసంస్థల వరకు ఎల్నినో ప్రభావం, దాని వల్ల ఎదురయ్యే పరిస్థితులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రతి గ్రామంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలనీ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ అంబాదాస్ రాజేశ్వర్, జిల్లా అటవీ శాఖ అధికారి జోజి, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి శ్రీనివాస్ రావు ,వ్యవసాయ శాఖ అధికారి దేవ్ కుమార్, ఉద్యాన వన శాఖ అధికారి ప్రతాప్ సింగ్, జిల్లా విద్యాధికారి రాజు తదితలు పాల్గొన్నారు.

ప్రైవేట్ హాస్పటల్ కు నోటీస్ జారీ



ముద్ర ప్రతినిధి, మెదక్:మెదక్ పట్టణంలోని లైఫ్ కేర్ హాస్పటల్ ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (డిఎంహెచ్ఓ) డా. గణేశ్వర్ శుక్రవారం నోటీసు జారీ చేశారు. అకస్మికంగా సందర్శించి గతంలో నోటీసులు జారీ చేసినా, హాస్పిటల్లో పనిచేస్తున్న సిబ్బంది శిశు విక్రయం విషయంలో పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు ఉన్నా హాస్పటల్ ను నడిపిస్తున్న సందర్భంగా తాజాగా నోటీసులు జారీ చేసినట్టు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. గణేశ్వర్ తెలిపారు. వారం రోజుల్లో నోటీసుకు జవాబు ఇవ్వనిచో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారం తదుపరి చర్యలను తీసుకుంటామని హెచ్చరించారు. ఆయనతో ఏ.వో. డా. హరిప్రసాద్, ఇంచార్జ్ మాస్ మీడియా ఆఫీసర్ అన్వర్, హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ మదన్ తదితరులున్నారు.

పోలీసు ఆయుధాలు, విధులపై అవగాహన

ఓపెన్‌హౌస్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు



ముద్ర ప్రతినిధి, మెదక్: పోలీసు శాఖ విధులు, నేరాల నియంత్రణలో వినియోగించే పరికరాలు, ఆయుధాలు, ప్రజల భద్రత కోసం అందించే సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు మెదక్ జిల్లా పోలీసు కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన ఓపెన్‌హౌస్ కార్యక్రమాన్ని ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ప్రారంభించారు. పోలీసు శాఖ విధి నిర్వహణలో ఉపయోగించే ఆయుధాలను విద్యార్థులకు ప్రదర్శించి, వాటి ప్రాముఖ్యతను వివరించారు. బాంబ్ డిస్పోజల్ బృందం వినియోగించే పరికరాలు, అనుమానాస్పద పేలుడు పదార్థాలను గుర్తించడం, ప్రమాదాలను నివారించడంలో వాటి పాత్రను అధికారులు వివరించారు. అనుమానాస్పద వస్తువులు కనిపిస్తే వాటిని తాకకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. డాగ్ స్క్వాడ్ పనితీరును ప్రత్యక్షంగా వివరించారు.

నూతన క్రిమినల్ చట్టాల అమలుపై సీపీ సమీక్ష



ముద్ర, శేరిలింగంపల్లి: సీసీటీఎన్ఎస్ అప్‌డేషన్లు, నూతన క్రిమినల్ చట్టాల అమలుపై సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేశ్ శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. అన్ని జోన్ల డీసీపీలు, అదనపు డీసీపీలు, ఏసీపీలు, ఎస్‌హెచ్ఓలు, సమావేశంలో పాల్గొన్నారు. ఈ-సాక్ష్య యాప్ వినియోగం, కేసుల దర్యాప్తులో 60, 90 రోజుల చట్టబద్ధమైన గడువుల పాటింపు, ఎఫ్ఐఆర్‌ల నమోదు, జీరో ఎఫ్ఐఆర్‌ల బదిలీ, సీసీటీఎన్ఎస్‌లో కేసుల వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయడంపై సమీక్షించారు. నూతన క్రిమినల్ చట్టాలను పకడ్బందీగా అమలు చేయడంతోపాటు, దర్యాప్తులను నిర్దిష్ట గడువుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. దర్యాప్తు నాణ్యత, పారదర్శకతకు ప్రాధాన్య మిస్తూ బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని పోలీస్ స్టేషన్లలో దర్యాప్తుల పురోగతి, డిజిటల్ రికార్డుల నిర్వహణ, చట్టబద్ధమైన గడువుల అమలును ప్రతిరోజూ పర్యవేక్షించాలని, పెండింగ్‌లో ఉన్న లోపాలను వెంటనే సరిదిద్ది రోజువారీ నివేదికలు సమర్పించాలని సీపీ స్పష్టం చేశారు.

జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి



ముద్ర ప్రతినిధి, ఖమ్మం, అక్టోబరు 23 : ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సరిత క్లినిక్ సెంటర్‌లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి యర్రా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో అర్హులైన కోట్లాది మంది ఓటర్ల పేర్లను తొలగించడం ప్రజాస్వామ్యంపై తీవ్ర దాడి అని మండిపడ్డారు. ప్రజల్లో తీవ్ర అసంతృప్తి, తీవ్రమైన ఆరోపణలు వెల్లువెత్తుతున్నా ఆయన పదవిలో కొనసాగడం అవమానకరమన్నారు.కేంద్రంలోని మోదీ, అమిత్ షా ప్రభుత్వం ఈ వ్యవహారంలో వంతపాడటం సరికాదని, దీనిపై దేశవ్యాప్తంగా సాగుతున్న ప్రజాస్వామ్య ఉద్యమాలను అణచివేసేందుకు యత్నించడం దుర్మార్గమని నాయకులు విమర్శించారు. వెంటనే రాష్ట్రపతి జోక్యం చేసుకుని జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి బర్తరఫ్ చేయాలని ప్రజా సంఘాల నాయకులు దొండపాడు రమేష్, బండెల వెంకయ్య, ప్రకాష్, రాంబాబు, ఇతర ముఖ్య నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజేంద్రనగర్‌లో డ్రగ్స్, ఆయుధాలు స్వాధీనం



ముద్ర ప్రతినిధి, రాజేంద్రనగర్: లోన్ రికవరీ పదారాలు సర్ఫరాజ్ చేయడంతో పాటు, తుపాకులు కలిగి ఉన్న వ్యక్తిని ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుని వద్ద నుండి రూ.4 లక్షల విలువైన మత్తు పదార్థాలు, తుపాకులు స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే...రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అత్తాపూర్ సిఖ్ చౌల్ ప్రాంతంలో ఎక్సైజ్ శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ దాడిలో లోన్ రికవరీ ముసుగులో మత్తు పదార్థాలు సరఫరా చేస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. సుమారు రూ.4 లక్షల విలువైన మత్తు పదార్థాలు, ఆయుధాలను స్వాధీనం చేసుకుని సర్దార్ రాజా సింగ్ (39) అనే వ్యక్తిని అరెస్ట్ చేశారు. నిందితుడి నివాసంలో తనిఖీలు నిర్వహించగా 1.5 కిలోల ఎండు గంజాయి, 1.13 కిలోల పోపీ స్ట్రాతో పాటు ఒక రివాల్వర్, రెండు పిస్టల్స్, ఐదు బుల్లెట్లు లభించాయి.నిందితుడు లోన్ రికవరీ ఏజెంట్‌గా పనిచేస్తూ, ఆ ముసుగులో మత్తు పదార్థాలను సరఫరా చేస్తున్నట్లు విచారణలో వెల్లడైనట్లు అధికారులు తెలిపారు. గంజాయి, పోపీ స్ట్రాను ఎక్కడి నుంచి తీసుకొచ్చాడు, ఆయుధాలు అతనికి ఎలా లభించాయనే అంశాలపై దర్యాప్తు చేస్తున్నామన్నారు

తల్వార్లతో విన్యాసాలు పోస్టులు పెట్టిన వారిపై కేసు


ముద్ర ప్రతినిధి, ఖమ్మం, అక్టోబరు 23 : పుట్టినరోజు వేడుకల పేరుతో తల్వార్లతో విన్యాసాలు చేస్తూ, వీడియోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఇద్దరు యువకులపై కొణిజర్ల పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన బుడేడ ఈశ్వర్, బుడేడ నర్సింహారావు పబ్లిక్ న్యూసెన్స్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. బహిరంగ ప్రదేశాల్లో తల్వార్ల వంటి పదునైన ఆయుధాలతో విన్యాసాలు చేస్తూ ఇతరులను భయభ్రాంతులకు గురిచేయడం, సోషల్ మీడియాలో పాపులారిటీ కోసం వాటిని ప్రచారం చేయడం చట్టవిరుద్ధమని ఎస్సై స్పష్టం చేశారు. ప్రజా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఇలాంటి చర్యలను పోలీసుశాఖ ఎంతమాత్రం సహించదని, తీవ్రంగా పరిగణిస్తుందని హెచ్చరించారు. యువత ఇలాంటి చట్టవ్యతిరేక చర్యలకు దూరంగా ఉండాలని, శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై సూరజ్ పేర్కొన్నారు.

టీబీ రహిత సమాజానికి కృషి

ముద్ర, సూర్యాపేట, అక్టోబర్ 23: క్షయవ్యాధి (టీబీ) నిర్మూలనకు పటిష్ట చర్యలు చేపట్టి, టీబీ రహిత గ్రామాల సంఖ్యను పెంచాలని జాతీయ ఆరోగ్య మిషన్ అదనపు కార్యదర్శి ఆరాధన పట్నాయక్ సూచించారు. శుక్రవారం న్యూఢిల్లీ నుంచి దేశవ్యాప్తంగా జిల్లా కలెక్టర్లు, వైద్య ఆరోగ్యశాఖ, ఎన్‌సీసీ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సూర్యాపేట కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆరాధన పట్నాయక్ మాట్లాడుతూ గ్రామాల్లో దీర్ఘకాలిక దగ్గు, ఇతర టీబీ లక్షణాలున్న వారిని గుర్తించి వెంటనే నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రతి మండలంలో ఎంపీడీవోల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి, ఎన్‌సీసీ క్యాడెట్లు, విద్యార్థులు, యువత, మై భారత్ వాలంటీర్లను భాగస్వాములను చేయాలని సూచించారు. టీబీ బాధితులకు దాతలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో పోషకాహార కిట్లు అందించాలని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో శిరీష, డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటరమణ, వైద్య సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో సత్తా చాటిన విద్యార్థులు

అభినందించిన కలెక్టర్



ముద్ర, సూర్యాపేట: జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన ఎంఎస్ఆర్ సెంట్రల్ స్కూల్ విద్యార్థులు కొల్లు మహీధర్, సాత్వికలను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అభినందించారు. జాతీయ స్థాయి ఇన్‌స్పైర్ సైన్స్ ప్రాజెక్టుల పోటీల్లో 'ప్రమాదాల నివారణకు ఆరోగ్య హెచ్చరికలతో కూడిన స్మార్ట్ స్టీరింగ్' ప్రాజెక్టును ప్రదర్శించి మహీధర్ జాతీయ అవార్డు సాధించారు. అలాగే సీబీఎస్ఈ జాతీయ అథ్లెటిక్స్ పోటీల్లో 600 మీటర్ల పరుగు పందెంలో సాత్విక స్వర్ణ పతకం సాధించింది. ఈ సందర్భంగా విద్యార్థులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సీహెచ్ శ్రీనివాస్‌రావు, జిల్లా సైన్స్ అధికారి దేవరాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పేదరికాన్ని జయించి వైద్యవిద్యకు.. నిఖితకు రూ.50 వేల చేయూత



ముద్ర, బీబీనగర్: పేదరికాన్ని అధిగమించి ప్రతిభతో ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థిని సోము నిఖితకు గోలి ప్రణీత–పింగల్‌రెడ్డి దంపతులు రూ.50 వేల ఆర్థిక సాయం అందించారు. బీబీనగర్ మండలం జైనపల్లి గ్రామానికి చెందిన సోము జంగయ్య–మాధవి దంపతుల కుమార్తె నిఖిత పదో తరగతిలో 10 జీపీఏ, ఇంటర్మీడియట్‌లో 989 మార్కులు సాధించింది. నీట్‌లో ఉత్తమ ర్యాంకుతో పటాన్‌చెరువులోని మహేశ్వర మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు పొందింది.అయితే ఆర్థిక ఇబ్బందులతో కళాశాల ఫీజు చెల్లించలేని పరిస్థితిని సాయి సంతోషి హైస్కూల్ కరస్పాండెంట్ ఈసారపు అచ్చయ్యగౌడ్ దాతల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు గోలి ప్రణీత–పింగల్‌రెడ్డి దంపతులు స్పందించి ఆర్థిక సహాయం అందించారు. ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని వారు తెలిపారు. కార్యక్రమంలో ఎండీ అక్బర్, ఎండీ మొయిన్, ఎలుగుల నరేందర్, కాసుల అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు బీఆర్ఎస్ ఇన్‌చార్జీల నియామకం

ముద్ర ప్రతినిధి, ఖమ్మం, అక్టోబరు 23 : తెలంగాణలో త్వరలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి నియోజకవర్గాల వారీగా పార్టీ ఇన్‌చార్జీలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ఎన్నికల సమీక్ష సమావేశం అనంతరం ఈ నియామకాలను ఖరారు చేశారు.సంబంధిత నియోజకవర్గాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో పూర్తిస్థాయిలో సమన్వయం చేసుకుంటూ, ఎన్నికల కార్యాచరణను విజయవంతంగా ముందుకు తీసుకెళ్లే బాధ్యతలను ఈ ఇన్‌చార్జీలకు అప్పగించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పినపాక ఎస్టీ నియోజకవర్గానికి దిండిగల రాజేందర్, ఇల్లందు ఎస్టీ నియోజకవర్గానికి చదా కిషన్ రెడ్డి ఇన్‌చార్జీలుగా వ్యవహరించనున్నారు. ఖమ్మం నియోజకవర్గ బాధ్యతలను టి. రవీందర్ రావుకు అప్పగించగా, పాలేరు నియోజకవర్గానికి ఎమ్మెల్సీ తాతా మధు ఇన్‌చార్జీగా నియమితులయ్యారు. మధిర ఎస్సీ నియోజకవర్గానికి మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, వైరా ఎస్టీ నియోజకవర్గానికి ఆర్.జె.సి. కృష్ణ, సత్తుపల్లి ఎస్సీ నియోజకవర్గానికి కూరాకుల నాగభూషణం ఇన్‌చార్జీలుగా బాధ్యతలు నిర్వర్తించనున్నారు. కొత్తగూడెం నియోజకవర్గానికి ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, అశ్వారావుపేట ఎస్టీ నియోజకవర్గానికి ఉప్పల వెంకట రమణ, భద్రాచలం ఎస్టీ నియోజకవర్గానికి రావులపల్లి రామ్ ప్రసాద్‌లను బీఆర్ఎస్ అధిష్టానం ఇన్‌చార్జీలుగా నియమించింది.

Printed, Published and owned by Aliminati Indra Reddy Printed at M/s. Kakatiya Printers, 2-24-96/6, Plot No. 26 & 27, L.N. Colony, New IDA, Uppal, Hyderabad500039, Medchal Malkajgiri Dist., Telangana and Published from H.No. 7-32/B, Flat No. 202, Sri Sai Heights, Sri Sai Nagar, Street No. 8, Hasbiguda, Medchal Malkajgiri District, Hyderabad 500007, Editor: Y Narender Reddy, RNI. Reg.No. TELTEL/2013/50413. e mail: mudradaily@gmail.com, Cell 9949193555